# జనవాహిని




ఇంతకీ ఆ డైలాగ్ ఎంటి అంటే..

8లో ఐరనే వంచాలా ఏంటి?.


ప్రచురణ, తెలంగాణ, | సంపుటి -08 | సంచిక -34 - శుక్రవారం 27-10-2023 | పేజీలు -4. | వెల రూ.2/-


## ఆన్‌లైన్‌లో ఎన్ని స్కాములో..! మరి వీటిని గుర్తించేదెలా?




2 లో

## అయ్యో గ్యాస్ ధర ఎక్కువైందా..?

– మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మహబూబ్ నగర్ ,అక్టోబర్26 **జనవాహిని**

మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని పాలకొండలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ గురువారం ఉదయం ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా కాలనీలోని ఓ ఇంటికి వెళ్లగా అక్కడ ఆసక్తికరమైన సంఘటన జరిగింది. పాలకొండకు చెందిన తిరుపతమ్మ ఇంటికి వెళ్లగా ఆమె కట్టెల పొయ్యిపై వేడివేడిగా జొన్న రొట్టెలు చేస్తూ కనిపించింది. అయ్యో తిరుపతమ్మ గ్యాస్ ధర ఎక్కువైందని కట్టెల పొయ్యి మీద చేస్తున్నావా.. మోదీ పెంచిన గ్యాస్ ధరను మేం భరించి మీకు భారం తగ్గించనున్నాం. జనవరి నుంచి రూ. 400లకే సిలిండర్ ఇచ్చి మీకు కట్టెల పొయ్యి నుంచి విముక్తి కల్పిస్తామని మంత్రి అన్నారు.

## స్కిల్ కేసులో ఆధారాలతోనే
# చంద్రబాబు అరెస్ట్

– బాబును రక్షించేలా పురంధేశ్వరి మీడియేషన్

–మంత్రి అంబటి రాంబాబు విమర్శలు



రాజమండ్రి,అక్టోబర్26 **జనవాహిని** చంద్రబాబుది కక్ష సాధింపు అరెస్ట్ అయితే కోర్టు రిమాండ్ ఎందుకు విధిస్తుందని మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. అన్ని ఆధారాలతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారని. నిజం గెలిచినందునే చంద్రబాబు జైల్లో ఉన్నారని

మిగతా 2లో



మిగతా 2లో

## వైసిపి సామాజిక న్యాయాన్ని ఎలుగెత్తండి

**మంత్రులు, శ్రేణులకు సిఎం జగన్ పిలుపు**

అమరావతి,అక్టోబర్26 **జనవాహిని**

ఏపీలో వైసీపీ అధికారం చేపట్టిన నాలుగున్నరేళ్లలో జరిగిన సామాజిక న్యాయాన్ని బస్సు యాత్రలో ఎలుగెత్తి చాటాలని సీఎం జగన్ మంత్రులు, పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తద్వారా రాబోయే రోజుల్లో పెత్తందారులతో జరిగే యుద్ధంలో పేదవాడి విజయానికి బాటలు వేయాలని ఆకాంక్షించారు.



- పూటకో పార్టీ మారే వాళ్లకు సిద్ధాంతాలు ఉండవు
- 50 ఏళ్లుగా ఫ్లోరైడ్? సమస్యను పరిష్కరించని కాంగ్రెస్?
- పదేళ్లలో మిషన్? భగీరథతో ఫ్లోరైడ్? సమస్యను పరిష్కరించాం
- డబ్బు మదంతో పనిచేసే వాళ్లకు బుద్ధి చెప్పాలి
- 24 గంటల కరెంటు ఇస్తున్నది ఎవరో ప్రజలు గమనించాలి
- కర్ణాటకలో అప్పుడే కరెంటు కష్టాలు మొదలయ్యాయి
- మునుగోడు బీఆర్?ఎస్? ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ విమర్శలు
- కేసీఆర్? దమ్ము ఏంటో దేశమంతా చూసింది
- కొత్తగా చూపాల్సిన అవసరం లేదు
- రైతు బంధు అనే పథకానికి ఆద్యుడు కేసీఆర్?
- రైతుబంధును దశలవారీగా రూ.16 వేలకు పెంచుతాం
- 24 ఏళ్ల క్రితమే ఒంటరిగానే ప్రయాణం ప్రారంభించా
- అచ్చంపేట నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీరు ఇస్తాం
- పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై 109 కేసులు
- ప్రాజెక్టు పూర్తయితే కేసీఆర్?కు పేరు వస్తుందనే అడ్డంకులు
- ఎవరు గెలిస్తే.. తెలంగాణ ముందుకు వెళ్తుందో వారినే గెలిపించాలి
- ధరణితో 15 నిమిషాల్లో భూములు రిజిస్ట్రేషన్? ధరణి రద్దు చేస్తే.. మళ్లీ దళారుల రాజ్యమే
- అచ్చంపేటలో ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కేసీఆర్?

మునుగోడు/అచ్చంపేట,అక్టోబర్26 **జనవాహిని**

ఈ ఎన్నికల్లో కూడా ఉపఎన్నికల్లో చూపిన చైతన్యాన్ని మునుగోడు ప్రజలు చూపించాలని బీఆర్?ఎస్? అధినేత, సీఎం కేసీఆర్? కోరారు. పూటకో పార్టీ మారే వాళ్లకు సిద్ధాంతాలు ఉండవని అన్నారు. నల్గొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలోని బీఆర్?ఎస్? ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్? పాల్గొని.. ప్రసంగించారు. ఆనాడు ఉపఎన్నికలో మునుగోడు నియోజకవర్గానికి ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో కూడా ఉపఎన్నికల్లో చూపిన చైతన్యాన్ని.. మునుగోడు ప్రజలు మరోసారి చూపించాలని కోరారు. నల్గొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలోని బీఆర్?ఎస్? ప్రజా ఆశీర్వాద సభ లో కేసీఆర్? పాల్గొని.. ప్రసంగించారు.

## ఉప ఎన్నిక ఫలితమే
# రిపీట్ కావాలి



# రైతులపై కాంగ్రెస్ పార్టీ కక్ష కట్టింది




**రైతుబంధు ఆపాలని ఫిర్యాదు చేయడం దారుణం**

**రైతులంతా కర్రుకాల్చి వాత పెట్టడం ఖాయం**


**మీడియా సమావేశంలో హరీష్ రావు హెచ్చరిక**

హైదరాబాద్,అక్టోబర్26 **జనవాహిని**

కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల ఉన్న వ్యతిరేకతను మరోసారి చాటుకుందని మంత్రి హరీశ్ రావు అన్నారు. రైతుబందు పథకం అనేది కొత్త పథకం కాదని.. అలాంటిది ఈ సమయంలో దాన్ని ఆపాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం ఏంటని ప్రశ్నించారు.రైతుబందు పొందిన 69 లక్షల రైతులు కాంగ్రెస్‌కు కర్రుగాల్చి వాతపెడతారని హెచ్చరించారు.

గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇప్పటిదాకా రూ. 75 వేల కోట్లను రైతులకు రైతుబంధు ద్వారా ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు. గత ప్రభుత్వాలు రైతుల నుంచి పన్ను కట్టించుకుంటే.. కేసీఆర్ రైతులకు డబ్బులు పంచారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఏం చెప్పినా ప్రజలు ఓట్లు వేయరు. 69 లక్షల మంది రైతులు కేసీఆర్ కు అనుకూలంగా ఉన్నారు. రైతు బంధు తరహాలోనే పెన్షన్లు, కేసీఆర్ కిట్ కూడా అపమంటారేమో అనిపిస్తోంది. రైతుల జోలికి వస్తే కబర్ధార్ అని హెచ్చరిస్తున్నా. డిపాజిట్లు గల్లంతు చేస్తామని హెచ్చరిస్తున్నాము. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు కావడం లేదు. కర్ణాటక ప్రజలు కొడంగల్, గద్వాల్ లో

మిగతా 2లో



## భారత్ కలల ప్రాజెక్టును ఆపడానికి హమాస్ దాడి

- హమాస్ దాడికి ఇది కూడా ఒక కారణమని నేను నమ్ముతున్నా
- దీనికి నా దగ్గర ఎలాంటి రుజువు లేదు కానీ నా మనస్సాక్షి అదే చెబుతోంది
- మేము దాడికి పాల్పడినవారిని వదిలిపెట్టలేం
- మేము ఈ ప్రాజెక్ట్‌ను వదిలిపెట్టలేం.. కొనసాగిస్తాం

2 లో

కాంగ్రెస్ పార్టీ అంటేనే
# రైతు విరోధి



హైదరాబాద్,అక్టోబర్26 **జనవాహిని**

మంత్రి కే తారక రామారావు కాంగ్రెస్‌పై సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతుబంధు నిలిపివేయాలని కాంగ్రెస్ పార్టీ ఈసీకి ఫిర్యాదు చేయడంపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు విరోధి అని మరోసారి రుజువైందని మంత్రి కేటీఆర్ విమర్శించారు.

మిగతా 2లో

- అన్నదాత పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్
- ఈసీకి ఫిర్యాదుతో మరోసారి రుజువైంది
- ప్రజాక్షేత్రంలో ఆ పార్టీకి గుణపాఠం తప్పదు
- ఇంటింటికీ మంచినీళ్లు నిలిపేయాలని ఫిర్యాదు చేస్తారేమో!!
- 24 గంటల కరెంటు కూడా ఆపేయమంటారేమో?
- అందులో కూడా కేసీఆరే కనిపిస్తారు కదా?
- కాంగ్రెస్‌పై మంత్రి కేటీఆర్ తీవ్ర విమర్శలు
- కాంగ్రెస్ రైతు వ్యతిరేక వైఖరిని ఎండగట్టాలి
- బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు

# ఉపఎన్నిక ఫలితమే రిపీట్ కావాలి

(మొదటి పేజి (తరువాయి)

50 ఏళ్లు పాలించిన కాంగ్రెస్? పార్టీ ఫ్లోరైడ్? సమస్యను పరిష్కరించలేదని సీఎం కేసీఆర్? అన్నారు. కానీ పదేళ్లలో ఆ సమస్యను పూర్తిస్థాయిలో మిషన్? భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికీ నీళ్లు ఇచ్చి రూపుమాపామని గుర్తు చేశారు. డబ్బు మదంతో పనిచేసే వాళ్లకు బుద్ధి చెప్పాలని కోరారు. 24 గంటల కరెంటు ఇస్తున్నది.. ఎవరో ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఆఖరికీ ప్రధాని రాష్ట్రం గుజరాత్?లో కూడా 24 గంటల కరెంటు ఇవ్వలేదన్నారు. చివరికీ ఈ ఏడాదే అధికారంలోకి వచ్చిన కర్ణాటకలో అప్పుడే కరెంటు కష్టాలు మొదలయ్యాయని పేర్కొన్నారు. ఆనాడు ఎన్నికల్లో కాంగ్రెస్?.. 20 గంటల కరెంటు ఇస్తామని అక్కడి ప్రజలను మోసం చేసింది. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం ఐదు గంటలే విద్యుత్? ఇస్తున్నారు. ఇవాళ కర్ణాటక రైతులు వచ్చి గద్వాల, కొడంగల్?లో ధర్నాలు చేస్తున్నారన్నారు. బీజేపీ వాళ్లు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులను తీసుకువచ్చి.. ఇక్కడ దించుతుంది.. అక్కడ వారికే దిక్కులేదు కానీ ఇక్కడకు వస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో 3 కోట్ల టన్నుల వరి పండుతోందని సీఎం కేసీఆర్? వివరించారు. రాష్ట్రంలో రేషన్? కార్డుదారులకు సన్న బియ్యం ఇస్తామని హామీ ఇచ్చారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి అయితే శివన్నగూడెం ప్రాజెక్టుకు నీళ్లు వస్తాయని చెప్పారు. అదే జరిగితే మునుగోడు నియోజకవర్గంలో 2 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామన్నారు. ఈసారి ఎన్నికలో కూడా ఉపఎన్నికలో చూపిన చైతన్యాన్ని మునుగోడు ప్రజలు మరోసారి చూపించాలని కోరారు. చైతన్యవంతులైన నల్గొండ ప్రజలు ధన బేహార్?లను తరిమి కొట్టాలని ఈ సందర్భంగా కోరారు. రైతు బంధు అనే పథకానికి ఆద్యుడు కేసీఆర్?.. ఈసారి రైతుబంధును దశలవారీగా రూ.16 వేలకు పెంచుతామని బీఆర్?ఎస్? అధినేత, సీఎం కేసీఆర్? అన్నారు.కేసీఆర్? దమ్ము ఏంటో దేశమంతా చూసిందని.. కొత్తగా చూపాల్సిన అవసరం లేదని తెలిపారు. మహబూబ్? నగర్?లోని అచ్చంపేట నియోజకవర్గంలో జరిగిన బీఆర్?ఎస్? ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. కేసీఆర్? దమ్ము ఏంటో దేశమంతా చూసిందని.. కొత్తగా చూపాల్సిన అవసరం లేదని బీఆర్?ఎస్? అధినేత, సీఎం కేసీఆర్? అన్నారు. ఎన్నికల్లో ప్రజలు గెలిస్తేనే.. అందరి జీవితాలు బాగుపడ తాయని తెలిపారు. మహబూబ్?నగర్? జిల్లా అచ్చంపేటలో నిర్వహించిన బీఆర్?ఎస్? ప్రజా ఆశీర్వాద సభ లో ముఖ్యమంత్రి కేసీఆర్? పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారం చేస్తూ.. కాంగ్రెస్? పార్టీపై విమర్శలు చేశారు. తెలంగాణ ప్రయాణం పదో సంవత్సరంలో ఎన్నికలు వచ్చాయని.. ముందే 24 ఏళ్ల క్రితమే తాను ఒంటరిగానే ప్రయాణం ప్రారంభించానని బీఆర్?ఎస్? అధినేత కేసీఆర్? పేర్కొన్నారు.

# ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలు భారీ స్కాం

(మొదటి పేజి (తరువాయి)

కుంభకోణాన్ని బయటపెట్టామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి గుర్తు చేశారు. 2023లో తెలంగాణతో పోలిస్తే ఏపీలో ట్రాన్స్ ఫార్మర్ల ధరలు ఎక్కువ అని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. 25 కేవీఏ ట్రాన్స్ ఫార్మర్ ధర తెలంగాణలో రూ.79,829 అయితే ఏపీలో రూ.1,78,800 ధర అని చెప్పుకొచ్చారు. 63 కేవీఏ ట్రాన్స్ ఫార్మర్ ధర తెలంగాణలో రూ.1,22,936 అయితే ఏపీలో రూ.2,81,00 అని వెల్లడించారు. తెలంగాణ కంటే ఏపీలో 200 నుంచి 300 శాతం ఎక్కువ ధరకు ట్రాన్స్ ఫార్మర్లు అమ్మకాలు జరిగాయని అన్నారు. గత ఏడాది ధరలు చెబితే ఇప్పటికీ ధరలు పెరగవా అని అంటున్నారని మండిపడ్డారు. ఒక్క ఏపీసీపీడీసీఎల్‌లో వచ్చిన ఆర్డర్లలో 60 శాతానికి పైగా షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ కేనని పత్రాలు చూపించారు. వచ్చిన ఆర్డర్లలో ఒక్క కంపెనీకే 60 శాతం కట్టబెడతారా అని మాజీ మంత్రి సోమిరెడ్డి నిలదీశారు. సీపీడీసీఎల్ పరిధిలోని రూ.611.4 0కోట్ల విలువైన పనుల్లో రూ.380 కోట్ల విలువైన పనులు షిరిడీసాయి

సంస్థకే అప్పగించడం వెనకున్న మర్మమేంటని నిలదీశారు. జగన్ రెడ్డి...వైసీపీ ప్రభుత్వ అవినీతి, కుంభకోణాలపై మాట్లాడే ధైర్యం లేకే మంత్రులు, వైసీపీనేతలు టీడీపీపై, చంద్రబాబుపై నిందలేస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చినప్పటినుంచీ వైఎస్ జగన్ అమలు చేస్తున్న ప్రతి స్కీమ్, ప్రతి ప్రాజెక్ట్ లోనూ స్కామ్ అవినీతేనని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా విద్యుత్ రంగంలో ముఖ్యమంత్రి దోపిడీపై హైకోర్టులో పిటిషన్ వేశానని తెలిపారు. ఏపీ సర్కార్ పలు అంశాల్లో కొన్ని కంపెనీలనే ప్రోత్సాహిస్తుండటం.. వాటికే టెండర్లు దక్కడం విపరీతమైన అవినీతి కారణంగానే ఎక్కువ ధరలకు కొనుగోళ్లు చేస్తున్నారని అన్నారు. ఈ రకంగా విద్యుత్ రంగంలో జగన్ ప్రభుత్వం భారీ స్కాంలకు పాల్పడుతోందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పవర్ సెక్టారులో స్కాంలో సీక్వెల్‌ను ప్రభుత్వం తెర లేపిందని తెలిపారు. పవర్ స్కాంలని పార్టులు పార్టులుగా బయట పెడతామ న్నామన్నారు. రూ.7 వేల కోట్ల స్మార్ట్ మీటర్ల కుంభకోణాన్ని తాము బయటపెట్టామని సోమిరెడ్డి తెలిపారు. స్మార్ట్ మీటర్ల కుంభకోణంపై హైకోర్టులో పిల్ వేశానని త్వరలో విచారణకు రాబోతోందన్నారు. అరబిందో.. షిర్డీ సాయి అనేవి జగన్‌కు దత్తపుత్రులు అని పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో భారీ ఎత్తున ట్రాన్స్ ఫార్మర్ల కుంభకోణం జరిగింది. వివిధ కెపాసిటీలతో ఉన్న ఒక్కో ట్రాన్సఫార్మరులోనే రూ.1 లక్ష నుంచి రూ.8 లక్షల వరకూ దోపిడీ జరిగింది. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేస్తున్న ట్రాన్సఫార్మర్ల కంటే చాలా అధిక మొత్తంలో ఏపీలో ధరలు ఉన్నాయి. ఏపీసీపీడీసీఎల్ పరిధిలో దాదాపు 62 శాతం మేర ఆర్డర్లు షిర్టీ సాయి సంస్థకే వెళ్తున్నాయి. షిర్డీ సాయి సంస్థకు నాసిరకం ట్రాన్సఫార్మర్ల సరఫరా చేస్తోందనే అంశంపై గత ప్రభుత్వం పెనాల్టీ విధించింది.


గత ప్రభుత్వం విధించిన ఆ పెనాల్టీని జగన్ ప్రభుత్వం రద్దు చేసింది. పెనాల్టీ రద్దు వెనుక మరో స్కాం ఉంది. పవర్ స్కాం పార్ట్-2లో మరిన్ని వివరాలు బయటపెడతా. దీన్ని వదిలి పెట్టేదే లేదు.. స్మార్ట్ మీటర్ల కుంభకోణంపై ఇప్పటికే హైకోర్టును ఆశ్రయించాం.. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళ్తాం. ప్రతి ఒక్కరూ ఆధారపడే విద్యుత్ రంగంలో భారీ దోపిడీనా.. ఈ స్కాంల వల్లే పేదలపై విద్యుత్ భారం అని సోమిరెడ్డి పేర్కొన్నారు.

## వైసిపి సామాజిక న్యాయాన్ని ఎలుగెత్తండి

(మొదటి పేజి (తరువాయి)

గురువారం నుంచి వైసీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రపై ఆయన ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'మన ప్రభుత్వంలో నా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కల్పించిన ప్రాధాన్యత ఈ రాష్ట్ర చరిత్రలోనే కాదు, దేశ చరిత్రలో మునుపెన్నడూ చూడనిది. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రగతిని ఓ హక్కుగా ప్రభుత్వం వారికి అందించింది. గత 53 నెలల కాలంలో రూ.2.38 లక్షల కోట్ల డీబీటీలో 75 శాతం ఈ వర్గాలకు చేరడమే దీనికి నిదర్శనం.' అంటూ జగన్ తన ట్విట్టర్ లో పేర్కొన్నారు.

## నవంబర్ 23వరకు తెలంగాణ ఇంటర్ పరీక్షల ఫీజుగడువు



హైదరాబాద్,అక్టోబర్26 తెలంగాణ ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్ ఫీజు గడువు తేదీలను ఇంటర్ బోర్డు విడుదల చేసింది. అయితే, ఇవాళ్టి నుంచి అనగా ( అక్టోబర్ 26)వ తేదీ నుంచి ఫీజు చెల్లింపు ప్రక్రియ స్టార్ట్ అయి.. నవంబర్ 14వ తేదీ వరకు ఎలాంటి జరిమానా లేకుండా విద్యార్థులు ఫీజును చెల్లించవచ్చని ఇంటర్ బోర్డు వెల్లడించింది. అనివార్య కారణాల వల్ల నవంబర్ 14వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించని స్టూడెంట్స్ నవంబర్ 16 నుంచి 23వ తేదీ వరకు 100 రూపాయల జరిమానా తో ఫీజు కట్టే అవకాశాన్ని కల్పించింది. ఇక, నవంబర్ 25 నుంచి డిసెంబర్ 4వరకు 5 వందల రూపాయల ఫైన్ తో, అలాగే, డిసెంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 13వ తేదీ వరకు వెయ్యి రూపాయలతో, డిసెంబర్ 15వ తేదీ నుంచి డిసెంబర్ 20వ తేదీ వరకు 2 వేల రూపాయల జరిమానా ఫీజు వవిద్యార్థులు చెల్లించవచ్చని తెలంగాణ ఇంటర్ బోర్డు తెలిపింది.

# కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతు విరోధి

(మొదటి పేజి (తరువాయి)

ప్రజాక్షేత్రంలో ఆ పార్టీకి గుణపాఠం తప్పదంటూ పేర్కొన్నారు. 'రైతుబంధు' నిలిపివేయాలని కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ ఫిర్యాదు చేయడంపై సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ ద్వారా విమర్శలు గుప్పించారు. ఇంటింటికీ మంచినీళ్లు, 24 గంటల కరెంటు కూడా ఆపేయమంటారేమో? అందులో కూడా కేసీఆరే కనిపిస్తారు కదా? అన్నదాత పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని ఇంకోసారి తేలిపోయింది. పెట్టుబడి సాయాన్ని అడ్డుకునే కపట కుట్రను తెలంగాణ రైతులు సహించరు. అన్నదాతల పొట్టకొట్టే కాంగ్రెస్ కుతంత్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తెలంగాణ రైతులు భరించరు అంటూ కేటీఆర్ కామెంట్ చేశారు. కాంగ్రెస్ అంటేనే.. రైతు విరోధి .. అని మరోసారి రుజువైపోయింది. అన్నదాత పాలిట నంబర్ వన్ విలన్.. కాంగ్రెస్ అని ఇంకోసారి తేలిపోయింది.. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలు కట్ చేయడం పక్కా. ఇప్పటికే నమ్మి ఓటేసిన పాపానికి కర్ణాటక రైతులను అరిగోస పెడుతున్నారు. తెలంగాణ రైతులకు కడుపునిండా కరెంట్ ఇస్తే ఓర్వలేక 3 గంటల మోసానికి తెర తీశారు. రైతుబంధు పథకానికి కూడా పాతరేసే ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదు.. అంటూ మంత్రి కేటీఆర్ ట్విట్లర్ లో రాశారు. కాంగ్రెస్ పార్టీ రైతుబంధు అపాలంటూ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి, రైతులను ఆగం చేసేందుకు ప్రయత్నం చేస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. ఇప్పటికే కొనసాగుతున్న ఈ కార్యక్రమాన్ని కేవలం అక్కసుతో ఆపేందుకు కుటిల ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ఇప్పటికే 11సార్లు పంట సీజన్లకు అనుగుణంగా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. కానీ కాంగ్రెస్ ఎన్నికల కోడ్ పేరు చెప్పి రైతులకు సహాయం ఆపేందుకు ప్రయత్నం చేస్తున్నదన్నారు. ఇలా కోడ్ పేరుచెప్పి ప్రభుత్వం అందిస్తున్న ఇంటింటికి మంచినీళ్లు.. 24 గంటల కరెంటును కూడా ఆపెయ్యమంటరా..? అని ప్రశ్నించారు. మరీ అన్ని సంక్షేమ పథకాల్లో కూడా కేసీఆరే కనిపిస్తడు కదా? దీంతో అన్ని పథకాలను కాంగ్రెస్ ఆపాలంటుందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ అంటేనే%ొా% రైతు విరోధి అని మరోసారి రుజువైపోయిందని, అన్నదాతల పాలిట నంబర్ వన్ విలన్ కాంగ్రెస్ అని కేటీఆర్ పేర్కొన్నారు. పెట్టుబడి సాయాన్ని అడ్డుకునే కపట కాంగ్రెస్ పార్టీ కుట్రను తెలంగాణ రైతులు సహించరని హెచ్చరించారు.

అన్నదాతల పొట్టకొట్టే.. కుటిల కాంగ్రెస్ కుతంత్రాలను ఎట్టి పరిస్థితుల్లో కూడా తెలంగాణ రైతులు భరించరన్నారు. రైతుబంధును ఆపాలని లేఖలు రాస్తున్న కాంగ్రెస్ తోకలను ప్రజలు కట్ చేయడం పక్కా అన్నారు కేటీఆర్. ఇప్పటికే.. నమ్మి ఓటేసిన పాపానికి.. కర్ణాటక రైతులను కాంగ్రెస్ పార్టీ అరిగోస పెడుతుందని కేటీఆర్ తెలిపారు. తెలంగాణ రైతులకు.. కడుపునిండా కరెంట్ ఇస్తే ఓర్వలేక మూడు గంటల మోసానికి తెర తీశారన్నారు. రైతుబంధు పథకానికి కూడా పాతరేసేలా ద్రోహం చేస్తున్న కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని కేటీఆర్ హెచ్చరించారు.

# భారత్ కలల ప్రాజెక్టును ఆపడానికి హమాస్ దాడి

న్యూఢిల్లీ,అక్టోబర్26 ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న యుద్ధానికి సంబంధించి అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ కీలక ప్రకటన చేశారు. భారత్ కలల ప్రాజెక్టును ఆపడానికి హమాస్ దాడి చేసిందని పేర్కొన్నారు. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన జి20 సదస్సు సందర్భంగా భారత్-పశ్చిమ ఆసియా-యూరప్ ఎకనామిక్ కారిడార్ (ఐఎంఈఈసీ)పై చేసిన ప్రకటన హమాస్ దాడికి ఒక కారణమని ఆయన అన్నారు. ఈ కారిడార్ మొత్తం ప్రాంతాన్ని రైల్వే నెట్‌వర్క్‌కు కలుపుతుంది. ఈ ప్రాజెక్ట్ మొత్తం ప్రాంతాన్ని రైల్వే నెట్‌వర్క్‌కు కలుపుతుంది. అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాద సంస్థ జరిపిన దాడుల్లో 1,400 మందికి పైగా ఇజ్రాయెల్ ప్రజలు మరణించారు. ఈ దాడి తర్వాత హమాస్‌పై ఇజ్రాయెల్ పెద్ద ఎత్తున ప్రతీకార చర్యను ప్రారంభించింది. ఇద్దరి మధ్య ఇంకా యుద్ధం నడుస్తోంది. అమెరికా పర్యటనలో ఉన్న ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో



కలిసి విలేకరుల సమావేశంలో బిడెన్ ఈ ప్రకటన చేశారు. ఆస్ట్రేలియన్ ప్రధాన మంత్రి ఆంథోనీ అల్బనీస్‌తో కలిసి సంయుక్త విలేకరుల సమావేశంలో బిడెన్ మాట్లాడుతూ.. " హమాస్ దాడికి ఇది కూడా ఒక కారణమని నేను నమ్ముతున్నాను. దీనికి నా దగ్గర ఎలాంటి రుజువు లేదు. కానీ నా మనస్సాక్షి చెబుతోంది. ఇజ్రాయెల్ కోసం ప్రాంతీయ సమైక్యత, మొత్తం ప్రాంతీయ సమైక్యత కోసం మేము చేసిన కృషి కారణంగా, హమాస్ ఈ దాడికి పాల్పడింది. మేము దాడికి పాల్పడినవారిని వదిలిపెట్టలేం. మేము ఈ ప్రాజెక్ట్‌ను వదిలిపెట్టలేం.. కొనసాగిస్తామని అన్నారు. హమాస్ దాడికి జో బిడెన్ ఇండియా-మిడిల్ ఈస్ట్-యూరోప్ ఎకనామిక్ కారిడార్ ని ఒక వారంలోపే ప్రస్తావించడం ఇది రెండోసారి. చాలా మంది ఈ ఆర్థిక కారిడార్‌ను చైనా ప్రాజెక్ట్‌కు ప్రత్యామ్నాయంగా కూడా చూస్తున్నారు. ఇది అమెరికా, ఇండియా, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, ఐరోపా దేశాలను సంయుక్తంగా కలుపుతుంది. సెప్టెంబరులో న్యూఢిల్లీలో జరిగిన జి20 సదస్సు సందర్భంగా భారత్ ఈ విషయాన్ని ప్రకటించింది. ఈ కారిడార్ రెండు భాగాలుగా ఉంటుంది. ఒక భాగం భారతదేశాన్ని గల్ఫ్ ప్రాంతంతో అనుసంధానించే తూర్పు కారిడార్, మరొక భాగం గల్ఫ్ ప్రాంతాన్ని యూరప్‌తో అనుసంధానించే ఉత్తర కారిడార్ గా ఉంది.

## స్కిల్ కేసులో ఆధారాలతోనే చంద్రబాబు అరెస్ట్

(మొదటి పేజి (తరువాయి)

మంత్రి స్పష్టం చేశారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరిలపై అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం విషయంలో పురందేశ్వరి వైసీపీ ప్రభుత్వంపై బురద చల్లుతున్నారు.చంద్రబాబును ఎలాగైనా కాపాడాలని పురందేశ్వరి తాపత్రయపడుతున్నారు. పురందేశ్వరి బీజేపీ అధ్యక్షురాలు కంటే మీడియేటర్‌గానే ఎక్కువగా వ్యవహరిస్తున్నారు. మహిళ కాబట్టి ఆవిడపై అంతకుమించి మాట్లాడలేను. ఢిల్లీ పెద్దలకు..ఆమె చెల్లి భువనేశ్వరికి పురందేశ్వరి రాయబారాలు నడుపుతున్నారు. చంద్రబాబుపై మాకు ఏ కక్ష లేదు..ఉంటే ఎన్నికల్లోనే తేల్చుకుంటాం. ప్రాథమిక ఆధారాలు ఉన్నాయి. కాబట్టే చంద్రబాబు అరెస్ట్ అయ్యారు. స్కిల్ కేసులో అరెస్ట్ తప్ప ఏం చేయడానికి లేదు. కొత్త బ్రాండ్లకు వైసీపీ అనుమతి ఇవ్వలేదు. బూమ్ బూమ్ బీర్ల కంపెనీకి అనుమతించింది చంద్రబాబేనని మంత్రి అంబటి రాంబాబు పేర్కొన్నారు. స్కిల్ స్కాం డెవలప్‌మెంట్ కేసు లో ప్రాథమిక ఆధారాలు ఉన్నాయి కాబట్టే చంద్రబాబు నాయుడు అరెస్ట్ అయ్యారని మంత్రి అంబటి రాంబాబు అన్నారు. చంద్రబాబుది కక్ష సాధింపు అరెస్ట్ అయితే రిమాండ్ ఎందుకు విధిస్తారు. అన్ని ఆధారాలతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారు. నిజం గెలిచినందునే చంద్రబాబు జైల్లో ఉన్నారు. మద్యం విషయంలో ఏపీ బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి వైసీపీ ప్రభుత్వంపై బురద చల్లుతున్నారు. చంద్రబాబును ఎలాగైనా కాపాడాలని పురందేశ్వరి తాపత్రయపడుతున్నారని మండిపడ్డారు.

## ఆన్‌లైన్‌లో ఎన్ని స్కాములో..! మరి వీటిని గుర్తించేదెలా?

ప్రస్తుతం ఇంటర్నెట్ అనేది మన జీవితంలో అంతర్భాగమైపోయింది. దీంతోపాటే ఆన్‌లైన్ మోసాలు కూడా అదే స్థాయిలో పెరిగాయి. హ్యాకర్లు, సైబర్ నేరగాళ్లు సామాన్యుల కంటే ఎప్పుడూ ఒక అడుగు ముందే ఉంటారు.వీళ్లు ప్రజలను మోసగించడానికి వినూత్నమైన మార్గాలను అనుసరిస్తుంటారు. మనం ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా మన డబ్బు, వ్యక్తిగత సమాచారాన్ని దోచేస్తారు. కాబట్టి ఆన్‌లైన్ మోసాల పట్ల ఎప్పటికప్పుడు అలర్ట్ అవ్వాల్సిందే. అలాంటి కొన్ని ఆన్‌లైన్ మోసాల గురించి ఇప్పుడు చూద్దాం..

యూపీఐ రిఫండ్ స్కామ్

యూపీఐ గురించి అందరికీ తెలిసిందే. కూరగాయల దగ్గర నుంచి కిరాణా స్టోర్ వరకు.. ఫోన్ రీఛార్జ్ నుంచి విమాన టికెట్ల వరకు వివిధ నగదు చెల్లింపులకు యూపీఐను ఉపయోగిస్తున్నాం. దీన్ని ఆసరాగా తీసుకుని ప్రజలను మోసగించడానికి స్కామర్లు కొత్త పద్ధతులను అవలంబించడం ప్రారంభించారు. ఇదే యూపీఐ రిఫండ్ స్కామ్. ఇక్కడ మోసగాళ్లు మీకు కాల్ చేసి మీరు చేసిన ఏదైనా చెల్లింపులలో మీకు కొంత రిఫండ్ ఇవ్వాల్సి ఉంటుందని తెలియజేస్తారు. బ్యాంకులు, ఆదాయపు పన్ను శాఖ అధికారులు లేదా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి ప్రముఖ ఇ-కామర్స్ వెబ్‌సైట్‌ల సిబ్బందిలా మీతో మాట్లాడతారు. మీకు మెసేజ్‌ను పంపడం ద్వారా లింక్‌ను పంచుకుంటారు. మీ డబ్బు వాపసు కావడానికి మీరు లింక్ ద్వారా నమోదు చేసుకోవాలని మిమ్మల్ని కోరతారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మీ బ్యాంకు ఖాతా వివరాలు, యూపీఐ ఐడీ పిన్‌ను నమోదు చేయాలని చెబుతారు. డబ్బు వెంటనే మీ ఖాతాలో జమ అవ్వాలంటే ఇవన్నీ అవసరమని మీపై ఒత్తిడి చేస్తారు. ఒకవేళ మీరు వారు చెప్పినట్టుగా చేస్తే వెంటనే మీ బ్యాంకు ఖాతా నుంచి డబ్బు డెబిట్ అయిపోతుంది. ఇటువంటి ఆఫర్‌తో ఎవరైనా మిమ్మల్ని సంప్రదిస్తే.. అసలు మీరు రిఫండ్‌కు అర్హులా కాదా? అని తెలుసుకోవాలి. తెలియని వారు పంపిన ఐడీల నుంచి వచ్చిన లింక్‌లపై క్లిక్ చేయొద్దు. బ్యాంకు ఖాతా నంబర్లు, యూపీఐ పిన్ వంటి సమాచారాన్ని ఎవరికీ షేర్ చేయొద్దు. ముఖ్యంగా గోప్యమైన సమాచారాన్ని బ్యాంకు, ఇతర అధికారులు మిమ్మల్ని ఎప్పుడు అడగరని గుర్తించాలి.

## రైతులపై కాంగ్రెస్ పార్టీ కక్ష కట్టింది

(మొదటి పేజి (తరువాయి)

కరెంట్ విషయంలో ఆందోళన చేశారు. కర్ణాటకలో మూడు గంటల కరెంట్ కూడా ఇవ్వడం లేదు. కేసీఆర్ పాలనలో నాణ్యమైన కరెంట్ ఇస్తూ ఎరువులు కూడా అందిస్తున్నాం. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు రైతు బందు కేసీఆర్ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు శత్రువుగా మారింది. రేపు కాంగ్రెస్ పార్టీ వస్తే రైతు బంధుకు రాం రాం చెబుతారు. కేవలం మూడు గంటల కరెంట్ మాత్రమే ఇస్తారు. 11సార్లు కాంగ్రెస్ కు అధికారం ఇస్తే ఒక్క పైసా ఇవ్వలేదు. మాకు రెండు సార్లు అవకాశం ఇస్తే 11 సార్లు రైతు బంధు ఇచ్చాము. ఒక నెల రోజులు కాంగ్రెస్ కుట్రలతో పథకాలు ఆగినా మళ్ళీ మేం అధికారంలోకి రాగానే ఇస్తాం.

రైతు రుణమాఫీ కోసం ఎన్నికల సంఘానికి లేఖ రాశామని అన్నారు.రైతుబంధు ఆపాలని ఈసీకి ఫిర్యాదు చేయడం రైతుల పట్ల కాంగ్రెస్ వైఖరిని స్పష్టం చేస్తోందని.. మరోమారు కాంగ్రెస్ రైతుల పట్ల వ్యతిరేకతను చాటుకుందని మంత్రి హరీష్‌రావు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ తలకిందులు తపస్సు చేసినా రైతుబంధు లబ్దిదారులు కాంగ్రెస్‌కు ఓటు వేయరన్నారు. అందుకే రైతుల మీద కక్ష పెంచుకున్నారని.. రైతుబంధు ఆపాలని అంటున్నారని మండిపడ్డారు. రైతుల జోలికి వస్తే కబర్దార్ అంటూ కాంగ్రెస్‌ను హెచ్చరించారు. రైతుబంధు ఇవ్వొద్దని ఎలక్షన్ కమిషన్‌కు కాంగ్రెస్ లేఖ ఎలా ఇస్తుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ తమని ఆగం చేసిందని కర్ణాటక రైతులు మొత్తుకుంటున్నారన్నారు. మూడు గంటల కరెంట్ చాలని పీసీసీ ప్రెసిడెంట్ అంటున్నారని.. కాంగ్రెస్ రైతుబంధు ఆపాలని కుట్ర చేస్తోందన్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతుబంధు ఇచ్చిన నేత కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. ఇది రైతుల పట్ల కేసీఆర్‌కు ఉన్న కమిట్‌మెంట్ అని అన్నారు. ఈసీకి కాంగ్రెస్ ఇచ్చిన లేఖను వాపస్ తీసుకోవాలని.. తెలంగాణ రైతులకు కాంగ్రెస్ క్షమాపణ చెప్పాలని మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు.

## మాజీ ముఖ్యమంత్రి యడ్యూరప్పకు బెదిరింపు కాల్స్ – జెడ్ కేటగిరీ భద్రత కల్పించిన కేంద్రం

న్యూఢిల్లీ,అక్టోబర్26: యడ్యూరప్పకు జెడ్ కేటగిరీ భద్రత కల్పించింది కేంద్ర ప్రభుత్వం. సెంట్రల్ ఇంటెలిజెన్స్ బ్యూరో ఇటీవల బెదిరింపు హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. కర్నాటకలో పనిచేస్తున్న ఛాందసవాద గ్రూపుల నుంచి ముప్పు పొంచి ఉన్న దృష్ట్యా, %×దీ% ఇటీవల యడ్యూరప్ప భద్రతపై కేంద్రానికి నివేదిక సమర్పించింది. %×దీ% నివేదికలో అతని భద్రత గురించి ఆందోళన వ్యక్తం చేసింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖకు నివేదిక సమర్పించింది. ఆ తర్వాత వారి భద్రతను పెంచడానికి నిర్ణయం తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సూచనల మేరకు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) కమాండోలకు చెందిన సాయుధ సిబ్బంది యడియూరప్ప భద్రతను చూసుకుంటారు. యడియూరప్ప భద్రత కోసం మొత్తం 33 మంది సీఆర్‌పీఎఫ్ సిబ్బందిని మోహరించనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అదనంగా, అతని నివాసం వద్ద 10 మంది సాయుధ స్టాటిక్ గార్డులు, ఆరుగురు వ్యక్తిగత భద్రతా అధికారులతో రౌండ్-ది-క్లాక్ భద్రతను నియమించారు. శిక్షణ పొందిన నైపుణ్యం కలిగిన డ్రైవర్లను కూడా వారి కాన్వాయ్‌లో చేర్చారు.

# గాజాలో వరదలై పారుతున్న కన్నీళ్లు!



టెల్ అవీవ్, అక్టోబర్ 26 ః ఇజ్రాయెల్ సైన్యం వైమానిక దాడులతో దద్దరిల్లుతున్న గాజా స్ట్రిప్‌లో పరిస్థితులు మరింత దయనీయంగా మారుతున్నాయి. ప్రధానంగా ఇంధన కొరత వల్ల సహాయక చర్యలు ఎక్కడివక్కడే నిలిచిపోతున్నాయి. పెట్రోల్, డీజిల్ లేకపోవడంతో వాహనాలు మూలనపడ్డాయి. క్షిపణుల దాడుల్లో ధ్వంసమైన భవనాల శిథిలాలను తొలగించే అవకాశం లేకుండా పోయింది. వాటికింద చిక్కుకుపోయిన మృతదేహాలు కుళ్లిపోతున్నాయి. మరోవైపు ఇంధన కొరత వల్ల ఆసుపత్రుల్లో జనరేటర్లు పనిచేయడం లేదు. డాక్టర్లు శస్త్రచికిత్సలు ఆపేస్తున్నారు. క్షతగాత్రులకు కనీస వైద్య సేవలు కూడా అందడం లేదు. ఫలితంగా మృతుల సంఖ్య పెరిగిపోతోంది. నిత్యం పదుల సంఖ్యలో మృతదేహాలు ఆసుపత్రుల నుంచి శ్మశానాలకు చేరుతున్నాయి. ఈ పరిణామాలపై ఐక్యరాజ్యసమితి అనుబంధ సంస్థ 'యూఎన్ ఏజెన్సీ ఫర్ పాలస్తీనియన్ రెఫ్యూజీస్' ఆందోళన వ్యక్తం చేసింది. గాజాకు ఇంధన సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని ఇజ్రాయెల్‌కు విజ్ఞప్తి చేసింది. ఇంధనం సరఫరా చేయకపోతే గాజాలో సహాయక చర్యలు అతిత్వరలో పూర్తిగా నిలిచిపోయే ప్రమాదం ఉందని వెల్లడించింది.

ఇక, గాజా జనాభా 23 లక్షలు కాగా, యుద్ధం ప్రారంభమైన తర్వాత వీరిలో 14 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. దాదాపు 6 లక్షల మంది ఐక్యరాజ్యసమితి సహాయక శిబిరాల్లో ఆశ్రయం పొందుతున్నారు. ఈజిప్ట సరిహద్దు నుంచి ఆహారం, నిత్యావసరాలను గాజాకు చేరవేసేందుకు ఇజ్రాయెల్ ఇటీవల అనుమతి ఇచ్చింది. దాంతో కొన్ని వాహనాలు గాజాకు చేరుకున్నాయి. పరిమితంగా అందుబాటులోకి వచ్చిన ఆహారం, నిత్యావసర సామగ్రిని రేషనింగ్ విధానంలో పాలస్తీనియన్లకు సరఫరా చేస్తున్నారు. ఇంధన కొరత మాత్రం తీరడం లేదు. ఎట్టిపరిస్థితుల్లోనూ పెట్రోల్, డీజిల్‌ను గాజాలోకి అనుమతించే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ సైన్యం తెగేసి చెబుతోంది.

కాగా, యూఎన్ ఏజెన్సీ ఫర్ పాలస్తీనియన్ రెఫ్యూజీస్' ప్రస్తుతం గాజాలో సహాయక చర్యల్లో నిమగ్నమైంది. క్షతగాత్రులకు వైద్య సేవలు అందిస్తోంది. విద్యుత్ లేక, పెట్రోల్, డీజిల్ లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఇకపై క్షతగాత్రులకు సేవలందించే పరిస్థితి లేదని చెబుతోంది. ఆహార ధాన్యాలు పంపిణీ చేయడానికి కూడా వాహనాలకు ఇంధనం లేదని పేర్కొంటోంది. పరిస్థితి ఇలాగే కొనసాగితే తాము పూర్తిగా చేతులెత్తేయడం తప్ప చేసేదేమీ లేదని 'యూఎన్ ఏజెన్సీ ఫర్ పాలస్తీనియన్ రెఫ్యూజీస్' అధికార ప్రతినిధి ఆవేదన వ్యక్తం చేశారు. గాజాలోని ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో మూడింట రెండొంతులు ఇప్పటికే మూతపడ్డాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. మరోవైపు, ఇజ్రాయెల్– హమాస్ మధ్య మొదలైన యుద్ధం మధ్యప్రాచ్యంలో అగ్గి రాజేస్తోంది. హమాస్‌కు ఆయుధాలు, ఆర్థిక సాయం అందిస్తూ అండగా నిలిచేవారిని వదిలిపెట్టబోమని ఇజ్రాయెల్ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. హమాస్‌కు సిరియా ప్రభుత్వం మద్దతు పలుకుతుండడంతో రగిలిపోతున్న ఇజ్రాయెల్ సైన్యం బుధవారం దక్షిణ సిరియాలోని సైనిక శిబిరాలపై వైమానిక దాడులు ప్రారంభించింది. బాంబుల వర్షం కురిపించింది. ఈ ఘటనలో 8 మంది సిరియా సైనికులు ప్రాణాలు కోల్పోయారు. సిరియా నుంచి తమపై రాకెట్ దాడులు జరుగుతుండడంతో తిప్పికొట్టామని, వైమానిక దాడులు చేసి సిరియా సైనిక మౌలిక సదుపాయాలను ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ సైన్యం ప్రకటించింది. అయితే, ఇజ్రాయెల్ సైన్యం దూకుడు పెంచిన నేపథ్యంలో లెబనాన్‌కు చెందిన హెజ్బొల్లా ముఖ్య నేత హసన్ నస్రల్లా హమాస్, పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్ అగ్రనాయకులతో సమావేశమయ్యారు. తాజా పరిణామాల గురించి చర్చించినట్లు సమాచారం. ఇజ్రాయెల్ సైన్యంపై హమాస్, హెజ్బొల్లా, పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్ సంస్థలు కలిసి పోరాడే సూచనలు కనిపిస్తున్నాయి. గాజాపై భూతల దాడులకు దిగితే తగిన మీకు గుణపాఠం నేర్పుతామంటూ ఇజ్రాయెల్‌ను హెజ్బొల్లా హెచ్చరించింది. హమాస్‌కు ఇరాన్ సాయం అందిస్తోందని ఇజ్రాయెల్ సైన్యం అధికార ప్రతినిధి డేనియల్ హగారీ చెప్పారు.

## కర్నాటకలో ఘోర రోడ్డు ప్రమాదం

చిక్‌బళ్లాపూర్, అక్టోబర్ 26 కర్ణాటకలోని చిక్‌బళ్లాపూర్ (అరతీజీశిజ్గీ÷÷జూబీస) వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. గురువారం ఉదయం చిక్‌బళ్లాపూర్ సమీపంలో వేగంగా దూసుకొచ్చిన కారు అదుపుతప్పి ఆగిఉన్న లారీని ఢీకొట్టింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న 12 మంది మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులను ఆంధ్రప్రదేశ్‌లోని సత్యసాయి జిల్లా గోరంట్ల (ఉనీసజీనిబ్గి÷జీ) మండలానికి చెందినవారిగా గుర్తించారు. గోరంట్ల నుంచి కర్ణాటకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## సీటీబీటీ నుంచి వైదొలగిన రష్యా



మాస్కో, అక్టోబర్ 26 అంతర్జాతీయ సమగ్ర అణ్వస్త్ర పరీక్షల నిషేధ(సీటీబీటీ) ఒప్పందం నుంచి వైదొలిగేందుకు రష్యా పార్లమెంటు ఎగువ సభ ఫెడరేషన్ కౌన్సిల్ ఆమోదం తెలిపింది. తద్వారా ఈ ఒప్పందానికి గతంలో ఇచ్చిన సమ్మతి రద్దుకు నిర్ణయం తీసుకుంది. ఇంతకుముందు ఈ తీర్మానానికి రష్యా పార్లమెంటు దిగువ సభ ఏకగ్రీవంగా ఓటు వేసిన సంగతి తెలిసిందే. దీంతో ఇక ఈ బిల్లుపై అధ్యక్షుడు పుతిన్ ఆమోద ముద్ర వేయడమే తరువాయి. 1996లో కుదిరిన సీటీబీటీ ఒప్పందం ప్రపంచంలో ఎక్కడా కూడా అణ్వస్త్ర పరీక్ష జరగకూడదని నిర్దేశిస్తోంది. ఎగువ సభ ఆమోదం లభించిన కొన్ని గంటల వ్యవధిలోనే రష్యా సైన్యం బుధవారం అధ్యక్షుడు పుతిన్ సమక్షంలో అణ్వస్త్ర సిమ్యులేషన్ అభ్యాసాలను నిర్వహించింది. శత్రుదేశాలు తమపైకి అణ్వస్త్రాలను ప్రయోగిస్తే వాటినెలా ఎదుర్కోవాలనే విషయమై వ్యూహాత్మకంగా శిక్షణ ఇస్తున్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది.

## పాఠ్య పుస్తకాలలో ఇక ఇండియా ఉండదు!

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 26ః పాఠ్యపుస్తకాల్లో ఇక ఇండియా స్థానంలో భారత్ అని వాడాలని నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) నియమించిన ఉన్నతస్థాయి కమిటీ సిఫార్సు చేసింది. 'అన్ని తరగతుల పాఠ్యపుస్తకాల్లో భారత్ పేరును వినియోగించాలని ఏకగ్రీవంగా తీర్మానించాం. దీంతో పాటు.. ప్రాచీన చరిత్రను 'క్లాసిక్ హిస్టరీ' పేరుతో విద్యార్థులకు బోధించాలని సిఫార్సు చేశాం' అని కమిటీ ఛైర్మన్ ఇసాక్ పేర్కొన్నారు. 'భారత్ పేరు.. పురాతనమైంది. ఏడువేల సంవత్సరాల క్రితం విష్ణుపురాణం లాంటి ప్రాచీన గ్రంథాల్లో 'భారత్' ప్రస్తావన ఉంది' అని చెప్పారు. అయితే ఈ సిఫార్సులపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని ఎన్‌సీఈఆర్‌టీ ఛైర్మన్ దినేశ్ ప్రసాద్ సకలాని తెలిపారు. ఇటీవల జీ20 సమావేశాల సందర్భంగా ఆహ్వాన పత్రాల్లో 'ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా' బదులు 'ప్రెసిడెంట్ ఆఫ్ భారత్' అని కేంద్ర ప్రభుత్వం అధికారికంగా పేర్కొన్న సంగతి తెలిసిందే. సదస్సులో మోదీ నామఫలకంలోనూ ఇండియా స్థానంలో భారత్ అని ఉంది. ÷ాఠ్యపుస్తకాల్లో హిందూ విజయాలకు ప్రముఖ స్థానం ఇవ్వాలని తమ కమిటీ పేర్కొందని ఇసాక్ తెలిపారు. 'పాఠ్యపుస్తకాల్లో ఎక్కువగా మన వైఫల్యాలనే ప్రస్తావించారు. మొగలులు, సుల్తానులపై మన విజయాలను పొందుపరచలేదు. చరిత్రను ప్రాచీన, మధ్య, ఆధునిక యుగాలుగా విభజించి భారత్ చీకట్లో ఉన్నట్లు బ్రిటిషర్లు చూపించారు. దేశ శాస్త్ర విజ్ఞానాన్ని, ప్రగతిని విస్మరించారు. అందుకే మధ్య, ఆధునిక యుగాలతో పాటు.. భారత్ చరిత్రలో సంప్రదాయ యుగాన్ని కూడా విద్యార్థులకు నేర్పాలని సూచించాం' అని ఇసాక్ చెప్పారు. భారత చరిత్ర పరిశోధన మండలి(ఐసీహెచ్‌ఆర్)లోనూ ఇసాక్ సభ్యుడిగా ఉన్నారు. ఎన్‌సీఈఆర్‌టీ కమిటీ సిఫార్సులను విపక్ష 'ఇండియా' కూటమి వ్యతిరేకించింది. చరిత్రను భాజపా తిరగరాయాలని అనుకుంటోందని అందుకే.. ఇలాంటి చర్యలు పాల్పడుతోందని విమర్శించింది.

## ఇండో- అమెరికన్ శాస్త్రవేత్తలకు అమెరికా పురస్కారాలు



వాషింగ్టన్, అక్టోబర్ 26 శాస్త్ర సాంకేతిక రంగంలో విశేష కృషి చేసినందుకుగానూ ఇద్దరు భారతీయ అమెరికన్ శాస్త్రవేత్తలను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అత్యున్నత పురస్కారాలతో గౌరవించారు. వైట్‌హౌస్ నేషనల్ మెడల్ ఫర్ టెక్నాలజీ అండ్ ఇన్నొవేషన్ అవార్డుతో ప్రొఫెసర్ అశోక్ గాడ్గిల్‌ను బైడెన్ సత్కరించారు. గాడ్గిల్ ప్రస్తుతం యూసీ బెర్కెలీ విశ్వవిద్యాలయం లో సివిల్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ విభాగంలో పదవీ విరమణ అనంతరం కూడా ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్నారు. చవకగా సురక్షిత తాగునీరును ఉత్పత్తి చేయడం, విద్యుత్తును ఆదా చేసే స్టవ్‌లు, బల్బుల రూపకల్పనలో ఆయన విశేష కృషి చేశారు. బాంబే విశ్వవిద్యాలయం, ఐఐటీ కాన్పూర్‌ల నుంచి భౌతికశాస్త్రంలో డిగ్రీ పూర్తి చేసిన గాడ్గిల్.. యూసీ బెర్కెలీ నుంచి పీహెచ్ డీ పట్టా పొందారు. ఆయన పరిశోధనా ఫలాలు 10 కోట్లకుపైగా ప్రజలకు మేలు చేశాయని వైట్‌హౌస్ పేర్కొంది. రో భారతీయ అమెరికన్ శాస్త్రవేత్త సుబ్రా సురేశ్‌కు నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్ పురస్కారం లభించింది. భారత్‌లో జన్మించిన సురేశ్ 25 ఏళ్లు వచ్చేటప్పటికే మెకానికల్ ఇంజినీరిగ్‌లో డిగ్రీ, మాస్టర్స్, పీహెచ్‌డీలను పూర్తి చేశారు. అనంతరం 1956లో అమెరికాలోని బ్రౌన్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్‌గా చేరి, పదేళ్లకే నేషనల్ సైన్స్ ఫౌండేషన్‌కు డైరెక్టర్‌గా నియమితులయ్యారు. తద్వారా ఆ పదవి చేపట్టిన తొలి ఆసియన్ అమెరికన్‌గా రికార్డులకెక్కారు. మెటీరియల్ సైన్స్‌లో ఆయన చేసిన కృషికిగానూ నేషనల్ మెడల్ ఆఫ్ సైన్స్ పురస్కారాన్ని అందుకున్నారు.

## రూ.22,303 కోట్ల ఎరువుల సబ్సిడీకి కేంద్రం ఆమోదం




న్యూఢిల్లీ, అక్టోబర్ 26 కేంద్ర ప్రభుత్వం 202324 రబీ పంటకాలానికి ఎరువులపై సబ్సిడీని ఖరారు చేసింది. ఫాస్ఫేటిక్, పొటాసిక్ (పికె) ఏరువులపై రూ 22,303 కోట్ల సబ్సిడీని కల్పించే నిర్ణయానికి కేంద్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రి మండలి సమావేశంలో రబీ సీజన్‌కు పంటలకు వేసే బలవర్ధక ఎరువులపై తగ్గింపు ధరల సబ్సిడీ కొనసాగుతుందని ఇప్పుడు ప్రధానమైన భూసార పోషకం డిఎపి బ్యాగుకు రూ 1350కి విక్రయించడం కొనసాగుతుందని కేబినెట్ భేటీ తరువాత సమాచార ప్రసారాల మంత్రి అనురాగ్ ఠాకూర్ బుధవారం విలేకరులకు వివరించారు. ఫాస్పరస్, పొటాసియం ఎరువులకు సంబంధించి ఈ రబీ సీజన్‌కు ఖరారు చేసిన పౌష్టిక ప్రాతిపదిక పదార్థాలపై సబ్సిడీ (ఎన్‌బిఎస్) ధరలు ఈ ఏడాది అక్టోబర్ 1 నుంచి వచ్చే ఏడాది మార్చి 31వ తేదీ వరకూ సాగుతాయని మంత్రి వెల్లడించారు. రైతాంగానికి అందుబాటు ధరలలో అవసరమైన రీతిలో ఎరువులు దొరికేలా చూస్తారని చెప్పారు. మే నెలలో కేంద్ర కేబినెట్ సమావేశంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువులపై సబ్సిడీని రూ 38,000 కోట్లుగా ఖరారు చేశారు. ఖరీఫ్ సీజన్‌లో మాదిరిగానే ఇప్పుడు కూడా 50 కిలోల డిఎపి ఎరువు బస్తా రూ 1,350గా ఉంటుందని వివరించారు. ఇక ఎన్‌పికె ప్రతి సంచీ ధర రూ 1470గా ఉంటుంది. కాగా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్ఎస్‌పి) ధర బ్యాగుకు రూ 500గా ఉంటుంది. మ్యురియేట్ ఆఫ్ పోటాష్ ధర బ్యాగుకు ఇంతకు ముందు రూ 1700 ఉండగా దీనిని స్వల్పంగా తగ్గించి రూ 1655గా ఖరారు చేశారు. కేంద్ర కేబినెట్ ఉత్తరాఖండ్‌కు సంబంధించి మరో నిర్ణయానికి ఆమోదం తెలిపింది. జమ్రాని డ్యామ్ బహుళార్థక సాధక ప్రాజెక్టును ప్రధాన మంత్రి కృషి సించాయి యోజనా ఆధ్వర్యపు సాగునీటి పారదలల ఉపయుక్త ప్రాజెక్టులోకి చేర్చారు. ఈ ప్రాజెక్టుకు రూ 2584 ఖర్చవుతుంది.

## మరోసారి వణికిన ఆఫ్ఘనిస్తాన్!

కాబూల్, అక్టోబర్ 26 ఆఫ్ఘనిస్థాన్ లో మరోసారి భూమి కంపించింది. గురువారం తెల్లవారుజామున 1.09 గంటలకు అఎ÷–గాన్‌లో భూకంపం వచ్చింది. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.3గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూ అంతర్భాగంలో 150 కిలోమీటర్ల లోతులో కదలికలు సంభవించాయని వెల్లడించింది. భూకంపం వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదు. కాగా, అఎ÷–గానిస్థాన్‌లో గత రెండు వారాల్లో భూకంపం రావడం ఇది నాలుగోసారి. అంతకుముందు ఈ నెల 13న 4.6 తీవ్రతతో, 11వ తేదీన 6.1 తీవ్రతతో మరోసారి భూకంపం వచ్చింది. ఇక గతవారం వచ్చిన భారీభూకంపం వల్ల 4 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. వేల సంఖ్యలో జనాలు గాయపడ్డారు. భూకంపం ధాటికి 20 గ్రామాల్లో 1983 ఇండ్లు నేలమట్టమయ్యాయని అఎ÷–గానిస్థాన్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖ ప్రకటించింది.

## అమెరికాలో కాల్పులు-22 మంది మృతి

వాషింగ్టన్, అక్టోబర్ 26 అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం రేగింది. మైనే రాష్ట్రంలోని లెవిస్టన్‌లో దుండగులు జరిపిన మాస్ షూటింగ్‌లో 22 మంది మరణించారు. మరో 60 మందికిపైగా గాయపడ్డారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు.

## రాజస్థాన్‌లో భార్యా భర్తల సవాల్!

జైపూర్, అక్టోబర్ 26 ః 2023 రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలలో దాంతా రామ్‌గఢ్ నియోజకవర్గం ఆసక్తికరమైన రాజకీయ పోరుకు సిద్ధమైంది. రెండు వేర్వేరు పార్టీలనుంచి భార్యా భర్తలు ఈ సారి ఎన్నికల బరిలోకి నిలవనున్నారు. దంతారామ్‌గఢ్‌లో భర్తపై భార్య పోటీ చేసే అవకాశం ఉందనే ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. ఎంతోకాలంగా కాంగ్రెస్ పార్టీ సేవలు చేసినా ఫలితం లేదని భావించిన భార్య ప్రత్యర్థి పార్టీని పోటీకి ఎంచుకోగా, కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న భర్త అదే నియోజకవర్గం నుంచి పోటీకి సిద్ధమవుతున్నారు. దీంతో భార్యా భర్తల మధ్య పోరులో గెలుపెవరిది అనేది ఆసక్తికరంగా మారింది. పీసీసీ మాజీ చీఫ్, ఏడుసార్లు ఎమ్మెల్యే నారాయణ్ సింగ్ కుమారుడు వీరేంద్ర సింగ్ కుటుంబం కాంగ్రెస్‌లో చిరకాలంగా కొనసాగుతోంది. కానీ వీరేంద్ర సింగ్ భార్య రీటా సింగ్ ఈ ఏడాది ఆగస్టులో జననాయక్ జనతా పార్టీ (జెజెపి)లో చేరారు. దీన్ని అవకాశం తీసుకున్న జేజేపీ రీటా సింగ్‌ను అభ్యర్థిగా ప్రకటించడంతో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైనట్టైంది. అటు కాంగ్రెస్ నాయకత్వం కూడా దాంతా రాంగఢ్ సిట్టింగ్ ఎమ్మెల్యే వీరేంద్ర సింగ్‌నే మరోమారు బరిలో దింపాలని యోచిస్తున్నట్టు తెలుస్తోంది.

అయితే 2018 అసెంబ్లీ ఎన్నికలకు ముందు దంతా రామ్‌గఢ్ నియోజకవర్గం నుండి పోటీ చేయాలని రీటా భావించి భంగపడ్డారు. ఇక్కడ పోటీకి పార్టీ ఆమె భర్తను ఎంపిక చేయడంతో మౌనం వహించారు. కానీ రాజకీయాల్లో ఎదగాలని భావిస్తున్న రీటా కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపారు. ఫలితం లేకపోవడంతో ఆమె కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పి జేజేపీలో చేరి మరీ దాంతా రామ్ గఢ్ టికెట్ సంపాదించారు. తాను మనసు చెప్పిందే చేశాను. ఇన్నాళ్లుగా ప్రజలతోనే ఉన్నా.. వారి ప్రతీ ఆపదలోనూ, అవసరమైనప్పుడల్లా వారికి అండగా ఉన్నాను అని చెప్పారు రీటా. అందుకే తన నిర్ణయాన్ని ప్రజలు అంగీకరించి, మద్దతిస్తారనే విశ్వాసాన్ని ప్రకటించారు. తన విజయంపై నమ్మకం ఉందని రీటా వ్యాఖ్యానించారు. మరోవైపు ఈ నియోజకవర్గంలో పార్టీ సీటు మళ్లీ తనకే దక్కుతుందనే ఆశాభావంతో ఉన్నారు వీరేంద్ర సింగ్. జేజేపీ ఆమెను (రీటాను) రంగంలోకి దింపింది, ఈ నేపథ్యంలో తనకు సీట్ లభిస్తే తమ మధ్య ప్రత్యక్ష పోరు తప్పదన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ–జేజేపీ కూటమి హర్యానాలో విజయం సాధించిన జేజేపీ ఇపుడు రాజస్థాన్‌లో కూడా ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతోంది.

రాష్ట్ర రాజకీయాల్లో చాలా చురుకుగా ఉండే రీటా 1995లో తొలిసారిగా దంతారామ్‌గఢ్ పంచాయతీ సమితి సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఆమె ప్రధాన్ ఎన్నికల్లో రెండు ఓట్ల తేడాతో ఓడి పోయారు. 2010లో సికార్ జిల్లా పరిషత్ సభ్యుని ఎన్నికలో పోటీ చేసి 2015 వరకు సికార్ జిల్లా అధ్యక్షురాలిగా కొనసాగారు. 2014లో సచిన్ పైలట్ పీసీసీ చీఫ్‌గా ఉన్న సమయంలో రీటా సింగ్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టారు. ఇప్పుడు రాజస్థాన్‌లో జేజేపీ మహిళా మోర్చా అధ్యక్ష పదవిని రీటా సింగ్‌కు కాగా 2018లో దాంతా రామ్ గఢ్ నియోజకవర్గం ఎన్నిల్లో పోటీ చేయనని నారాయణ్ సింగ్ ప్రకటించడంతో వీరేంద్ర సింగ్‌కు కాంగ్రెస్ టికెట్ లభించింది.

## భారత్‌లోనే అత్యధిక నిరుద్యోగం




న్యూఢిల్లీ, అక్టోబర్ 26 కేంద్రంలోని మోదీ సర్కారు పాలనలో భారత్ అన్ని రంగాల్లో నూ తిరోగమనం చెందుతున్నది. ప్రపంచ ఆకలి సూచీలో భారత్ అట్టడుగున నిలిచినట్లు ఇటీవలి నివేదికలో వెల్లడైన విషయం తెలిసిందే.

పొరుగుదేశాలతో పోలిస్తే భారత యువతలో నిరుద్యోగిత రేటు అధికంగా ఉన్నట్టు ప్రపంచబ్యాంకు నివేదిక వెల్లడించింది. భారత్‌తో పోలిస్తే పాకిస్థాన్, బంగ్లా దేశ్, భూటాన్‌లో పరిస్థితులు మెరుగ్గా ఉన్నట్టు పేర్కొన్నది. దేశంలో నిరుద్యోగం అతిపెద్ద సమస్యని 15–34 ఏండ్ల వయస్కుల్లో సుమారు 36 శాతం మంది అభిప్రాయపడ్డారు. లోక్‌నీతి–సీఎస్‌డీఎస్ సర్వేలో ఈ విషయం వెల్లడైంది.

## కేరళ గబ్బిల్లాల్లో నిపా వైరస్ లక్షణాలు!



తరువనంతపురం, అక్టోబర్ 26 కేరళలోని కోజికోడ్ జిల్లాను గత నెలలో నిపా వైరస్ భయపెట్టిన ఘటన మరువకముందే వయనాడ్ జిల్లాల్లోని గబ్బిల్లాల్లో నిపా వైరస్ పాజిటివ్ లక్షణాలున్నట్టు వెల్లడైంది. ఐసీఎంఆర్ జరిపిన పరీక్షల్లో ఈ విషయం వెల్లడైందని కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణా జార్జ్ తెలిపారు. 'రోగులను పరీక్షించేటప్పుడు ఏ చిన్న అనుమానం వచ్చినా డాక్టర్లు జాగ్రత్త వహించాలి' అని ఆమె కోరారు. నిపా వైరస్ లక్షణాల వల్ల గత నెలలో కేరళలో ఇద్దరు రోగులు చనిపోయినట్టు డాక్టర్లు భావించారు.

## కర్ణాటకలో ప్రముఖుల మెడకు 'పులిగోరు' ఉచ్చు

బెంగళూరు, అక్టోబర్ 26 కర్ణాటకలోని పలువురు ప్రముఖులను ఇప్పుడు 'పులిగోరు' వెంటాడుతోంది. పులిగోరు ధరించారన్న కారణంతో బిగ్‌బాస్ హౌస్‌లో ఉన్న వర్తుర్ సంతోష్‌ను ఇటీవల అటవీ శాఖ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటన అనంతరం పులిగోర్లు ధరించిన పలువురి ప్రముఖుల వీడియోలు, ఫొటోలు వైరల్‌గా మారాయి. దీంతో వారిపై చర్యలు తీసుకోవాలంటూ ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. ఇందులో నటుడు దర్శన్, జేడీఎస్ నేత నిఖిల్ కుమార స్వామి, భాజపా రాజ్యసభ ఎంపీ జగ్గేశ్, నిర్మాత రాక్‌లైన్ వెంకటేశ్, జ్యోతిష్యుడు వినయ్ గురూజీ తదితరులకు సంబంధించిన వీడియోలు వైరల్‌గా మారాయి. దీంతో అటవీ శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. సంతోష్ అరెస్ట్ అనంతరం.. ఎంపీ జగ్గేశ్ రెండేళ్ల క్రితం ఇచ్చిన ఇంటర్వ్యూ ఒకటి తాజాగా వెలుగులోకి వచ్చింది. అందులో జగ్గేశ్ పులిగోరు ధరించి కనిపించారు. తన 20వ పుట్టినరోజు సందర్భంగా తల్లి తనకు గిఫ్ట్‌గా ఇచ్చారని చెప్పారు.

# మేరే మట్టి మేరే దేశ్



బషీరాబాద్ అక్టోబరు 26 జనవాహిణి ప్రతినిధి :- బషీరాబాద్ మండలం లో ఎంపిడిఓ కార్యాలయంలో మేరే మట్టి మేరే దేష్ కార్యక్రమంలో భాగంగా వివిధ గ్రామాల నుండి మట్టిని అయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు మట్టి నమ్మునలను సేకరించి వాటిని జాగ్రత్తగా
భద్రపరిచి డిస్ట్రిక్ ఆఫీస్ కు తరలించామని ఎంపిడిఓ రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు యిట్టి కార్యక్రమంలో వివిధ గ్రామ పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ లు ఐకేపీ ఏస్పియం మరియు ఎంపిడిఓ సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలను రాజకీయ పార్టీలు మెని పేస్టోలో పెట్టాలి

– ఎస్ రమా సిఐటీయు రాష్ట్ర ఉప అధ్యక్షురాలు




కామారెడ్డి అక్టోబర్ 26 (జనవాహిణి)కామారెడ్డి జిల్లా సీఐటీయూ అనుబంధ సంఘాల ముఖ్యనాయకుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది వారు అజర్ అయి వారు మాట్లాడుతూ కార్మికుల మెనిపోస్టు తయారు చేయడం జరిగింది అన్ని రాజకీయ పార్టీలకు అన్ని రకాల కార్మికుల మెని పోస్టును మీ మీ రాజకీయ పార్టీలలో పెట్టాలని ఇవ్వడం జరిగింది ఈరోజు గత తొమ్మిదేళ్లుగా పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ ఇతర రాజకీయ పార్టీలు గానీ కార్మికులను పర్మినెంట్ చేస్తామని గాని కనిస వేతనాలు 26,000 ఇస్తామని కానీ కార్మిక రంగాలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని గాని ఆ ఆ రాజకీయ పార్టీలు మెని పోస్టులో పెట్టలేవు ఒక మోకాన అంగన్వాడి గాని ఆశా వర్కర్లు గాని మున్సిపల్ కార్మికులు గాని మధ్యాహ్న భోజన కార్మికులు గాని బీడీ కార్మికులు గాని అలాగే అసంఘటిత కార్మికులు గాని ఏ కార్మిక రంగానికి చెందిన ఒక్క మెనిపోస్టు గాని ఆ రాజకీయ పార్టీలు పెట్టలేవు ఇప్పటికైనా రాజకీయ పార్టీలు కార్మికుల మెని పోస్టును రాజకీయ పార్టీ మేనిఫెస్టో లో పెట్టాలని అలాగే నిరుద్యోగులకు నోటిఫికేషన్ వేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులకు పర్మినెంట్ చేయాలని ఏ రాజకీయ పార్టీ అయితే వారి మేనిఫెస్టోలో పెడతారో వారికే కార్మిక లోకం అండగా ఉంటుందని లేనిపక్షంలో రాబోయే ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని వారు హెచ్చరించారు ఈ సమావేశానికి పాలడుగు సుధాకర్ రాష్ట్ర కమిటీ సభ్యుడు . జిల్లాకన్వీనర్ చంద్రశేఖర్ సి ఐ టి యు నాయకులు వెంకట్ గౌడ్. రాజనర్సు ,రవళి,బిల్డింగ్ యూనియన్ జగదీశ్,సత్యం, అంగన్వాడీ కల్పన,సునంద, ఆశా,పద్మ,అనిత,మిడ్డేమీల్స్ సరస్వతి,రాజమని,సోమలింగం, ఐ కే పి శివరాం,జిల్లా అధ్యక్షుడు. అనసూయ, కిశోర్,మున్సిపల్ మహిబూబ్ ,దీపక్ ,వీరయ్య, దీవెన,మిషన్ భగీరథ అనిల్,శేషికుమార్,104,నంతోష్,స్వామి,గ్రామపంచాయతీ బాలునర్సు,శ్యామ్,సుమర్ 200 మంది ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల కోసం పాటుపడే వ్యక్తికి ఓటెయ్యండి...



కామారెడ్డి అక్టోబర్ 26 (జనవాహిణి) ప్రజల కోసం పాటుపడే వ్యక్తికి ఓటేయాలని బిఎల్ఎఫ్ అభ్యర్థి సిరిగాద, సిద్ధిరాములు,జీవిత భాగ స్వామి సబిత అన్నారు. గురువారం రాజంపేట మండలం ఆరేపల్లి, ఆరేపల్లి తండాలో గ్రామలలో సబిత తన బృందంతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటికి తిరిగి మాట్లాడుతూ ప్రజల కోసం పాటుపడుతూ నిత్యం ప్రజల కోసం పాటుపడి వ్యక్తికి ఓటు వేయాలని ఆమె ప్రజలను కోరారు. ఉచితల కోసం కాకుండా ఉద్యోగాల కోసం పోరాడాలన్నారు. గత 35 సంవత్సరాల నుండి పేదల కోసం, బీడీ కార్మికుల కోసం, విద్యార్థుల కోసం పోరాడుతూనే ఉన్న వ్యక్తి సిద్ధిరాములు అన్నారు. ఈ కార్యక్రమం లో బిఎల్ ఎఫ్, రాష్ట్ర నాయకులు, బి,జగదీష్, కామారెడ్డి జిల్లా నాయకులు,స్వామి,గంగాదర్ మల,స్వప్న,శ్యామల, మురళి,దర్మారెడ్డి,భారతి,విజయ తదితరులు పాల్గొన్నారు.

# ముందస్తు అనుమతి పొందిన వాటినే ప్రసారం, ముద్రణ చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్



కామారెడ్డి, అక్టోబర్ 26 (జనవాహిణి)
ఎన్నికల కమీషన్ నియమావళి మేరకు వివిధ రాజకీయ పార్టీల ప్రకటనలకు సంబంధించి మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ నుండి ముందస్తుగా అనుమతి పొందిన వాటినే ప్రసారం, ముద్రణ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా తో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఛానళ్లలో ప్రసారాలకు, ప్రింట్ మీడియా లో ప్రకటనలకు సంబంధించి ముందస్తుగా అనుమతి పొందకుండా ప్రచురించడం, ప్రసారం చేయడం ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు వస్తుందని, అట్టి ఖర్చును అభ్యర్థి పేర చూపించడం జరుగుతుందని అన్నారు. నామినేషన్ వరకు ఖర్చును ఆయా పార్టీల ఖాతాలో, నామినేషన్ వేసినప్పటి నుండి అభ్యర్థి ఖర్చు క్రింద చూయించడం జరుగుతుందని అన్నారు. అభ్యర్థి పేర వారి అనుచరులు ఖర్చు చేసిన అట్టి ఖర్చు అభ్యర్థి ఖాతాలో చూయించడం జరుగుతుందని, ఒక వేల అభ్యర్థి సమ్మతించకుంటే పబ్లిషర్ పై చర్య తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రకటనలకు సంబంధించిన స్క్రిప్ట్, వీడియో, ఖర్చు, తదితర వివరాలను నిర్ణీత దరఖాస్తు ఫారం వెంట సమర్పించాలని, వాటిని పరిశిలించి ఏం.సి.ఏం.సి. కమిటీ ఆమోదం తెలుపుతుందని అన్నారు. అనుమానిత చెల్లింపు వార్తలపట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అదేవిధంగా సామాజిక మాధ్యమాలలో బల్క్ ఎస్.ఏం.ఎస్. లు, వాయిస్ మెసేజిలు, సినిమా హాళ్లలో , రేడియోలలో ప్రకటనలకు సంబంధించి ముందస్తుగా అనుమతి పొందాలని సూచించారు. అదేవిధంగా నిబంధనల ననుసరించి ఎన్నికల కరపత్రాలు, పోస్టర్లు, ఇతర మెటీరియల్ ముద్రించేటప్పుడు తప్పని సరిగా అనుమతి పొందాలని సూచించారు. వాటిపై ప్రింటర్, ప్రచురణ కర్త పేరు, చిరునామా, సెల్ ఫోన్ నెంబర్,, ప్రతుల సంఖ్య తో పాటు ప్రింటింగ్ చార్జీల వివరాలను , ముద్రితమైన ప్రచార సామగ్రి, పబ్లిషర్ ఇచ్చిన డిక్లరేషన్ కాపీని సమర్పించాలని సూచించారు. అసత్య వార్తల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వచ్చిన మెస్సేజ్ లో వాస్తవం గ్రహించి నిర్ధారణ చేసుకోవాలని సూచించారు. పోలింగ్ కు 2 రోజుల ముందు సైలెన్స్ పీరియడ్ చాలా కీలకమని న్యూస్ రిపోర్టింగ్ లో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు,అధికారులు ఏమి చేయాలో, ఏమి చేయకూడదో నిర్దిష్టంగా పేర్కొనడం జరిగిం దని, ఆ మేరకు నడుచుకోవాలన్నారు. సభలు, సమావేశాలకు, లౌడ్ స్పీకర్ లకు, వాహనాలకు ముందస్తుగా అనుమతి పొందాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం నిరంతరం పర్యవేక్షిస్తుందని, సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని, ఎన్నికలకు సంబంధించి ఏదేని సమాచారం కొరకు 1950 కు ఫోన్ చేయవచ్చని కలెక్టర్ అన్నారు.
ఈ సమావేశంలో నోడల్ అధికారులు కిషన్, సింహ రావు, శాంతి కుమార్, సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి మాస్టర్ ప్లాన్ బాధిత రైతుల అభ్యర్థే ఎన్నికల్లో పోటీలో ఉండాలి

– ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కే .ఏ. పాల్..



కామారెడ్డి అక్టోబర్ 26 (జనవాహిణి)కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలో మాస్టర్ ప్లాన్ బాధిత రైతులతో కేఏ పాల్ సమావేశమయ్యారు. భవిష్యత్ కార్యాచరణపై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా పాల్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. గతంలో కేసీఆర్ కు తానంటే అమితమైన ప్రేమ అని, తన వద్ద కేసీఆర్ ఆర్థిక సహాయం కూడా పొందారన్నారు. కానీ ఇప్పుడు ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. కాంగ్రెస్ , బీజేపీ , బీఆర్ఎస్ వల్ల ఒకొక్క కుటుంబంపై 20 లక్షల అప్పు ఉందని చెప్పారు. మునుగోడులో ఒకొక్క సర్పంచుకు 2 కోట్లు ఇచ్చారని ఇక్కడ గెలుపు కోసం ఒక్క ఓటుకు 3 లక్షలైన ఇస్తారని ఆరోపించారు. తన జీవితంలో ఎవరికి నమస్కారం చేయలేదని, రైతుల కోసం చీఫ్ జస్టిస్ కు నమస్కరించానని తెలిపారు. రైతులకు వ్యతిరేకంగా కేంద్రం చట్టాలు తెస్తే కేసీఆర్ వాటికి మద్దతిస్తే ప్రధాని మోదీకి 72 గంటల సమయమిచ్చి నల్ల చట్టాలు వెనక్కి తీసుకొనేలా చేశానని తెలిపారు. ధరణి పోర్టల్ ద్వారా 12 లక్షల కోట్లు దోచుకున్నారని, 6 లక్షల కోట్లు దాచుకున్నారని, 5 లక్షల కోట్ల అప్పు చేశారని ఆరోపించారు. రైతులకు రుణమాఫీ చేయలేదని , ఒక్కో రైతు పేరిట ప్రపంచ బ్యాంకు , కేంద్రం ద్వారా 5 లక్షల అప్పు చేసి కేవలం 50 వేల రుణమాఫీ చేశారన్నారు.నామినేషన్లు వేస్తే కేసీఆర్ ఓడిపోరు
కామారెడ్డిలో రైతులు 100 నామినేషన్లు వేస్తే ఓట్లు చీలి పోతాయి తప్ప కేసీఆర్ ఓడిపోరని తెలిపారు. అందుకోసం రైతుల నుంచే ఒక వ్యక్తిని ఎన్నుకుని అభ్యర్థిగా బరిలో ఉంచాలని కేఏ పాల్ సూచించారు. అలా చేస్తే రైతుల పక్షాన నవంబర్ 10 నుంచి 30 వరకు కామారెడ్డిలో తానే స్వయంగా ప్రచారం చేస్తానన్నారు. కేసీఆర్ ను ఓడించి రైతు అభ్యర్థిని గెలిపించుకుంటే కామారెడ్డి చరిత్రలో నిలుస్తుందని తెలిపారు.
కామారెడ్డి ప్రజలకు మూడు హామీలు..రైతులు తమ అభ్యర్థిని నిలిపి గెలిపిస్తే కామారెడ్డి ప్రజలకు మూడు పనులు చేస్తానన్నారు. అపోలో ఆస్పత్రిని మించి కామారెడ్డిలో ఆస్పత్రి నిర్మిస్తానని, ప్రతి మండలానికి ఒక అంబులెన్స్ ఏర్పాటు చేస్తానని, కామారెడ్డిలో హెలికాప్టర్ అందుబాటులో ఉంచి రోగులను అందులోనే తరలిస్తానన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తానని తెలిపారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని, దానికోసం కంపెనీలు ఏర్పాటు చేస్తానని , రైతులు , నిరుద్యోగుల్లో కన్నీళ్లు లేకుండా చేస్తానని పేర్కొన్నారు. డిసెంబర్ 3 న ఎన్నికల ఫలితాల అనంతరం 10 వ తేదీన ఆస్పత్రి, ఉచిత విద్య కోసం శంకుస్థాపన చేసి మార్చి 10 నాడు ప్రారంభిస్తానని హామీ ఇచ్చారు.%

## తలసేమియా చిన్నారుల ప్రాణాలను కాపాడుదాం

– మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి...




కామారెడ్డి అక్టోబర్ 26 (జనవాహిణి)తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం 29వ తేదీ ఆదివారం రోజున ఎస్ ఆర్ గార్డెన్స్ లో మెగా రక్తదాన శిబిరాన్ని మెసేజ్ ఫర్ స్మైల్ మరియు కామారెడ్డి రక్తదాతల సమూహం ల ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న యువకులు మానవతా దృక్పథంతో స్పందించి పెద్ద ఎత్తున రక్తదానం చేయడానికి ముందుకు రావాలన్నారు.తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ రక్తం అవసరం ఉంటుందని వారికి కావాల్సిన రక్తం దొరకకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,వారి ప్రాణాలను కాపాడాలనే మంచి సాకల్పంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని కావున ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకొని రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఇప్పటివరకు 1200 ల యూనిట్ల రక్తాన్ని కామారెడ్డి జిల్లా నుండి చిన్నారులకు అందజేసి కామారెడ్డి ప్రజల మానవత్వాన్ని తెలంగాణ రాష్ట్రానికే చాటి చెప్పడం జరిగిందని అన్నారు.రక్తదానం చేయాలనుకున్నవారు 9492874006,7 095696736,9553181399 ఈ నెంబర్లకు సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రాక్తదాతలసమూహ అధ్యక్షుడు డాక్టర్ వేదప్రకాష్,మెసేజ్ ఫర్ స్మైల్ జిల్లా సమన్వయకర్త అబ్దుల్ కరీం,సర్వర్ లు పాల్గొనడం జరిగింది.;
కంపెనీ నడపాలంటే కప్పం కట్టాల్సిందే’

## వైకాపా నేత దాడిపై ప్రవాస పారిశ్రామికవేత్త ఫిర్యాదు

నరసరావుపేట టౌన్,‘పంచాయతీ పరిధిలో కంపెనీ నడపాలంటే ప్రతినెలా కప్పం కట్టాలి..మమ్మల్ని కాదని ముందుకెళ్తే నీ సంగతి చూస్తాం. కంపెనీ మూసేసినా గత లాభాల్లో వాటాలు పంచాలి.. లేదంటే ఖబడ్దార్’ అంటూ వైకాపా నేత ఒకరు తన అనుచరులతో ప్రవాస పారిశ్రామికవేత్తపై దాడికి పాల్పడిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది.. ఇందులో వాలంటీర్ కూడా కీలకపాత్ర పోషించారు. దీనిపై బాధితుడు పోలీసులకు ఫిర్యాదుచేశారు. వివరాలిలా.. పల్నాడు జిల్లా నాదెండ్ల మండలం కనపర్రుకు చెందిన నాతాని వెంకట్రావు ప్రవాసాంధ్రుడు.

# సిఎం జగన్‌కు బాధితుల వినతులు

### తక్షణ సాయంగా చెక్కుల పంపిణీ చేసిన కలెక్టర్

రాజానగరం,అక్టోబర్26 క్రీడాకారుడు అర్జీ బాలకృష్ణ కు రూ .2.50 లక్షల చెక్కును కలెక్టర్ మాధవీలత అందచేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రాజానగరం మండలం దివాన్ చెరువు గ్రామంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న నేపథ్యంలో పలువురు అర్జీదారుల సమస్య తెలుసుకుని తక్షణం వారిని ఆదుకోవాలని ఆదేశించారని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అర్జి దారులకు కలెక్టర్ చెక్కులను పంపిణీ చేసారు.ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత వివరాలు తెలుపుతూ, మొత్తం ఆరు మంది అర్జీదారులకి రూ 5 లక్షల యాభై వేల తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగిందన్నారు. సిఎం ఇచ్చిన హామీ మేరకు చెక్కులను అందజేసినట్లు తెలిపారు.రాజమహేంద్రవరం రూరల్ మండలం ధవళేశ్వరం కి చెందిన అర్జీ బాలకృష్ణ, ఈ ఏడాది డిసెంబర్ 10 నుంచి 18 వరకు జరిగే జొహర్తాపా మలేషియాలో జరిగే బరువు 75 కిలోల కేటగిరీ పోటీలకి అర్హత సాధించారని, క్రీడల్లో పాల్గొనేందుకు ప్రయాణ ఖర్చు, ఇతర ఖర్చుల కోసం రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం కోసం అభ్యర్థించారన్నారు. ఈమేరకు స్పందించిన ముఖ్యమంత్రి అల్ ది బెస్ట్ చెపుతూ, రాష్ట్రం యొక్క కీర్తిని ఇనుమడింప చెయ్యాలని అభిలాష వ్యక్తం చేశారు. సిఎం ఆదేశాల మేరకు అర్జీ బాలకృష్ణ కి రూ.2.50 లక్షల చెక్కు అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచే వారికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం అందజేయడం జరుగుతుంది అనడానికి ఇటువంటి ఘటనలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.ఆర్థిక సహాయం కోరిన అర్జి దారుల్లో డా. అంబేద్కర్ కోనసీమ జిల్లా , అన్నవరం గ్రామానికి చెందిన పెయ్యాల బాబురావుగుడాల, కళ్లు కనిపించడం లేదని తెలియ చెయ్యగా రూ.1.00 లక్షల మంజూరు చేస్తూ చెక్కును, మల్కిపురం మండలం, గుడపల్లి గ్రామానికి చెందిన రాపాక వెంకట సూర్య నారాయణ కు రు.25 వేలు, పి. గన్నవరం మండలం, వాడపల్లి గ్రామానికి చెందిన దాకే చంద్ర ఫణి కుమార్ రు. 1.00 లక్షల చెక్కు, ఆర్థిక సహాయం మంజూరు కొరకు అభ్యర్థనపెనుగొండ మండలం,పెనుగొండ గ్రామానికి చెందిన కే. లక్ష్మి కుమారి తండ్రి అకస్మాత్తుగా మరణించడం తో ఆర్థిక సాయం కోసం అర్జి చేసుకోగా రు. 50 వేలు చెక్కు ,

ఉద్యోగం కొరకు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ కు సిఫారసు చెయ్యడం జరిగిందన్నారు. నల్లజర్ల మండలం పోతవరం గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ ఖాదర్ ఆర్థిక సహాయం కోసం కోరగా రు.25 వేలు చెక్కు ఇవ్వడం జరిగిందన్నారు. నల్లజర్ల మండలం పోతవరం గ్రామానికి చెందిన తోట ఇంద్ర కుమారిఇంటి స్థలం పట్టా కోసం అభ్యర్థన చెయ్యడం జరిగిందని, తదనుగుణంగా చర్యలు తీసుకోవడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు.

# నా తండ్రి ఎన్టీఆర్ నుంచి పౌరుషం

- చంద్రబాబు నుంచి ఓర్పు నేర్చుకున్నాను
- ఏ తప్పు చేయకున్నాఅరెస్టు చేశారు
- 48రోజులుగా చంద్రబాబును నిర్బంధించారు
- ఆలస్యమైనా న్యాయమే గెలుస్తోంది
- నారా భువనేశ్వరి కీలక వ్యాఖ్యలు



అమరావతి,అక్టోబర్26:టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ అక్రమం.. ఈ విషయంలో 'నిజం గెలవాలి' పేరుతో యాత్రకు పూనుకున్నారు చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి..యాత్రలో భాగంగా పరామర్శలు, ముఖాముఖి కార్యక్రమాలు, సభలు నిర్వహిస్తున్నారు.. ఇక, మహిళలు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చిన నారా భువనేశ్వరి.. కొంత భావద్వేగానికి గురయ్యారు.. మనవడు దేవాన్ష్ తన తాత (చంద్రబాబు)ను అడిగాడు.. మేం, విదేశాలకు వెళ్లాదని చెప్పాల్సి వచ్చిందన్నారు.. కుంభకోణం అని చెబుతున్న డబ్బు ఏ అకౌంట్ లోకి వెళ్లింది అని చెప్పడం లేదన్న ఆమె.. ప్రజల సొమ్ము మా కుటుంబానికి అవసరం లేదన్నారు. సీఐడీ ఎప్పుడైనా వచ్చి విచారించుకోవచ్చు అని సూచించారు. ఇక, ములాఖత్ లో మాకు ఇచ్చే సమయం 30 నిమిషాలు.. అందులో 25 నిమిషాలు ప్రజల గురించి, పార్టీ గురించి అడుగుతారు.. మిగిలిన ఐదు నిమిషాలు మాత్రమే మా గురించి మాట్లాడుతారని గుర్తుచేసుకున్నారు. ఎన్నికలు దగ్గరకు వస్తున్న వేళ ఆయన్ను (చంద్రబాబు) ప్రజలకు దూరం చేయాలని, ఓర్వలేకే ఇలా చేశారంటూ ఆవేదన వ్యక్తం చేశారు భువనేశ్వరి.. తండ్రి నుంచి నాకు కొంత పౌరుషం వచ్చింది.. చంద్రబాబు నుంచి క్రమశిక్షణ, ఓర్పు నేర్చుకున్నానని తెలిపారు. ఎప్పుడూ బయటకు రాని మహిళలు కూడా ఇప్పుడు బయటకు వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. అది చంద్రబాబు పై ఉన్న నమ్మకం అన్నారు. చంద్రబాబు జైలు నుంచి విడుదల చేసిన లేఖపై కూడా విచారణ అంటే ఆశ్చర్యం వేస్తుందన్న ఆమె.. పనికిమాలిన అంశాలపై విచారణ ఏంటి? ప్రజల సమస్యలు గురించి ప్రభుత్వం పట్టించుకోవాలని సలహా ఇచ్చారు. మేం చంద్రబాబు ఆహారంలో విషం కలుపుతునా ్నమని అంటున్నారు.. వారి ఆలోచన అంత హీనంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.. మాకు ఆ కుసంస్కారం లేదన్న ఆమె.. దేవాన్ష్ తన తాతను అడిగాడు.. విదేశాలకు వెళ్లాదని చెప్పాం అన్నారు. పవన్ కళ్యాణ్ కూడా మాలాగానే ఆలోచిస్తున్నారు.. అందుకే రెండు పార్టీలు కలిసి ముందుకు వెళ్లాలన్నారు నారా భువనేశ్వరి.. ఇక, ' నిజం గెలవాలి ' సభలో నారా భువనేశ్వరి మాట్లాడుతూ.. ఒక్కదాన్నే తిరుమల దర్శనానికి వెళ్తే చాలా బాధేసిందన్నారు.. ఇంట్లో నలుగురం నాలుగు దిక్కులు అయ్యాం.. చంద్రబాబు ను జైల్లో పెట్టి ఇప్పటికి 48 రోజులు అవుతోందన్నారు. ఎస్వీ యూనివర్సిటీ నుంచే చంద్రబాబు రాజకీయ జీవితం మొదలైందని గుర్తుచేసిన ఆమె.. తిరుమలతో పాటు ఇతర పుణ్య క్షేత్రాలను చంద్రబాబు నాయుడు అభివృద్ధి చేశారు.. ప్రతి జిల్లాను పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దారు.. చంద్రబాబు నాయుడు ప్రతి జిల్లాకు ఎన్నో పరిశ్రమలు తీసుకువచ్చారు.. కానీ, ఇప్పటి ప్రభుత్వం పెట్టిన హింస భరించలేక పరిశ్రమలు వేరే రాష్ట్రాలకు వెళ్లిపోయాయని విమర్శించారు.. అమరరాజా పరిశ్రమ విషయంలో ఇదే జరిగింది.. నిరుద్యోగులకు ఉద్యోగాలు రాకుండా పోయాయన్న ఆమె.. ఐఎస్ బి సంస్థ కోసం చంద్రబాబు ఎంతో కష్టపడ్డారు.. కానీ, భయపెట్టి సంస్థలను వెళ్లగొడుతున్నారనరి ఆవేదన వ్యక్తం చేశారు. హింస, కేసులు, భయపెట్టడంలో ఏపీ నంబర్ వన్ గా మారిందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం నుంచి స్వాతంత్ర్యం రావాలని ఇప్పుడు మనం పోరాటం చేస్తున్నాం.. తన కోసం చనిపోయిన వారి ఇళ్లకు వెళ్లి పలకరించమని నాకు చంద్రబాబు చెప్పారు.. ఎవరూ భయపడకండి అంటూ ధైర్యం చెప్పారు నారా భువనేశ్వరి.

## నూతన వధూవరులకు సిఎం జగన్ ఆశీర్వాదం

రాజానగరం,అక్టోబర్26 తూర్పుగోదావరి జిల్లా రాజానరగం మండలంలో సీఎం వైఎస్ జగన్ పర్యటించారు. రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా ఇంద్ర వందిత్ సోదరుడు విజయ్ గణెశిష్ మోహన్ వివాహ రిసెప్షన్‌కు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ హాజరయ్యారు. రాజానగరం మండలం దివాన్‌చెరువు డి.బి.వి.రాజు లేఅవుట్‌లో జరిగిన వివాహ రిసెప్షన్ వేడుకలో వరుడు విజయ్ గణెశిష్ మోహన్, వధువు సుకీర్తి (మాజీ ఎమ్మెల్యే కొత్తపల్లి జానకిరామ్ కుమార్తె)లను ఆశీర్వదించారు. సిఎం రాకతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## జగన్‌ది దోపిడీ ప్రభుత్వం: పసుపులేటి

తిరుపతి,అక్టోబర్26 వైసీపీ సర్కారుపై జనసేన చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరి ప్రసాద్ విమర్శలు గుప్పించారు. 'చంద్రబాబు అరెస్టు అయిన వెంటనే కష్టాల్లో ఉన్న నా అన్న వెంట నేను ఉంటాను అని పవన్ కల్యాణ్ ఏపీకి వస్తే వైసీపీ అడ్డుకుంది. రాష్ట్రానికి అభివృద్ధి చూపిన నాయకుడు, ప్రపంచ స్థాయి నగరంగా అమరావతిని తీర్చిదిద్దాలని తపన పడిన నాయకుడు చంద్రబాబు. ఆశయం ఉన్న నేత పవన్ కల్యాణ్. అభివృద్ధి, ఆశయం ఉన్న నాయకులు ఓ వైపు ఉంటే... దోచుకునే నాయకుడు మరో వైపు ఉన్నారు. నారా భువనేశ్వరి మాట్లాడే ప్రతి మాట మహిళలను చైతన్య పరిచేలా ఉంటోంది. కృష్ణుడు చంద్రబాబు, అర్జునుడు పవన్ కల్యాణ్. తెలుగుదేశం నేతలు జై జనసేన అనాలి. జనసేన నేతలు జై తెలుగుదేశం అనాలి.' పసుపులేటి హరి ప్రసాద్ అన్నారు.

# కర్నాటక రోడ్డు ప్రమాదంపై జగన్ దిగ్భ్రాంతి

### బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని హామీ

### ప్రమాద ఘటన కలచివేసింన్న పవన్ కళ్యాణ్




అమరావతి,అక్టోబర్26 కర్ణాటకలోని చిక్కబళ్లాపూర్ సమీపంలో ఈ తెల్లవారుజామున జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఏపీకి చెందిన 12 మంది దుర్మరణంపాలయ్యారు. రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఓ కారు వేగంగా వచ్చి ఢకొ?ట్టింది. ఆ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా... మరో 8 మంది ఆసుపత్రికి తరలిస్తుండగా కన్నుమూశారు. ఈ ఘోర ప్రమాదంపై ఏపీ సీఎం జగన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కప్రమాదంలో సత్యసాయి జిల్లాకు చెందిన ప్రయాణికులు దుర్మరణం చెందడం ఎంతో కలచివేసిందన్నారు. మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు.

ప్రమాదంలో గాయపడి విషమంగా ఉన్న మరో వ్యక్తికి మెరుగైన వైద్యం అందేలా చేస్తున్నామని వెల్లడించారు.రోడ్డు ప్రమాదంలో వలస కూలీలు మృతిచెందడం బాధాకరమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌అన్నారు. గురువారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో ఏపీకి చెందిన వలస కూలీలు దుర్మరణం పాలవడం ఆవేదన కలిగించింది. మృతి చెందినవారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. పేద కుటుంబాలకు చెందిన వీరిని ఏపీ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలి. బాధితులకు తగినంత నష్ట పరిహారం అందించాలి. క్షతగాత్రులకు మెరుగైన వైద్యసేవలు అందించాలి. ఉపాధి కోసం కూలీలు కర్ణాటకకు వెళ్తుండగా ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం బాధాకరం. తమ ప్రాంతంలోనే వారికి ఉపాధి అవకాశాలు లభించి ఉంటే పొరుగు రాష్ట్రాలకు వలసపోయే అవసరం ఉండేది కాదు‘ అని పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే అరెస్ట్‌తో టిడిపి ఆందోళన

శ్రీకాకుళం,అక్టోబర్26: శ్రీకాకుళం జిల్లా కవిటిలో టిడిపి ఎమ్మెల్యే బెందాళం అశోక్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇచ్ఛాపురంలో గురువారం వైసిపి చేపట్టనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర ప్రారంభం నేపథ్యంలో దాన్ని నిరసిస్తూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు నల్లజెండాలతో నిరసన ర్యాలీ చేపట్టారు. రామయ్యపుట్టుగలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి కవిటిలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే అశోక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసిపి ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను అణచివేస్తోందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఆ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత రావడంతోనే సామాజిక సాధికార యాత్ర పేరుతో కొత్త నాటకానికి తెరతీశారని విమర్శించారు. అనంతరం ఎమ్మెల్యేను పోలీసుల అరెస్ట్ చేసి కవిటి పీఎస్‌కు తరలించారు. ఎమ్మెల్యేను అక్రమంగా అరెస్ట్ చేశారంటూ టిడిపి నేతలు, కార్యకర్తలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల వైఖరిని ఖండించారు.

## విజయవాడ డివిజన్‌లో పలు రైళ్లు రద్దు



విశాఖపట్టణం,అక్టోబర్26: దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని విజయవాడ డివిజన్‌లో పలు రైళ్లు రద్దయ్యాయి. డివిజన్ పరిధిలోని భద్రతా పనుల కారణంగా ఈ రైళ్లను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. రద్దైన వాటిలో ప్యాసింజర్ సహా, ఉదయ్ డబుల్ డెక్కర్ రైలు ఉన్నాయి. అక్టోబర్ 27, 28, 29 తేదీల్లో రాజమండ్రి – విశాఖ మధ్య నడిచే ప్యాసింజర్ రైలును (07466) పూర్తిగా రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఆయా తేదీల్లో తిరుగు ప్రయాణం అయ్యే రైలు (07467) కూడా రద్దు చేస్తున్నట్లు పేర్కొన్నారు.విశాఖపట్నం – విజయవాడ మధ్య ఉదయ్ ఎక్స్‌ప్రెస్ పేరుతో నడిచే డబుల్ డెక్కర్ (22701) రైలును 27, 28 తేదీల్లో రద్దు చేస్తున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. తిరుగు ప్రయాణమయ్యే రైలు కూడా అయా తేదీల్లో అందుబాటులో ఉండదని పేర్కొన్నాయి. వీటితో పాటు 26, 27, 28 తేదీల్లో పలు రైళ్లను పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే అధికారులు పేర్కొన్నారు. విశాఖపట్నం– కిరండూల్ (18514) నైట్ ఎక్స్‌ప్రెస్ కొరాపుట్ నుంచి తిరిగి ప్రయాణం అవుతుంది. అలాగే హౌరా – జగ్దల్‌పూర్ సామలేశ్వరి ఎక్స్‌ప్రెస్ టిట్లాగఢ్ నుంచి హౌరాకు తిరిగి ప్రయాణం అవుతుంది. భువనేశ్వర్–జగ్దల్‌పూర్ హిరాఖండ్ ఎక్స్‌ప్రెస్ (18447) కొరాపుట్ నుంచి తిరిగి ప్రయాణం అయ్యి భువనేశ్వర్ చేరుతుందని రైల్వే వర్గాలు తెలిపాయి.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను జగన్ మోసం చేస్తున్నాడు

### టీడీపీ ఏపీ చీఫ్ అచ్చెన్నాయుడు



అమరావతి,అక్టోబర్26: పేదల గొంతు కొస్తున్న పెత్తందారు జగన్ రెడ్డి పేరుతో టీడీపీ బ్రౌచర్ విడుదల చేశారు టీడీపీ ఏపీ చీఫ్ అచ్చెన్నాయుడు. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ..బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలను జగన్ మోసం చేస్తున్నాడన్నారు. పెత్తందారు జగన్ పేదల గొంతు కొస్తూ పాలన చేస్తున్నారని, అన్ని వర్గాలన జగన్ ఇబ్బంది పెట్టారన్నారు. బడుగుల అభివృద్ధిపై ఇన్నాళ్లూ గాఢ నిద్రలో ఉండి.. మళ్లీ మోసం చేసేందుకు బస్ యాత్ర అంటున్నారని, బడుగులను జగన్ ఊచ కోత కోశారన్నారు అచ్చెన్నాయుడు. బడుగుల హక్కులను జగన్ ప్రభుత్వం కాలరాశారని, దారి మళ్లించిన ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల గురించి సమాధానం చెప్పి వైసీపీ బస్ యాత్ర చేపట్టాలన్నారు అచ్చెన్నాయుడు. అంతేకాకుండా.. 'నిధుల్లేని.. ఆర్థిక సాయం అందించలేని కార్పోషన్లను ఏర్పాటు చేసి బీసీ కులాలను మోసం చేశారు. పుట్టినప్పట్నుంచి.. చనిపోయేంత వరకు బడుగుల కోసం చంద్రబాబు ఎన్నో పథకాలు పెట్టారు. చంద్రబాబు పెట్టిన పథకాలని జగన్ రద్దు చేశారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లల్లో జగన్ ప్రభుత్వం బీసీ కోటాను తగ్గించేశారు. బీసీలకు అన్యాయం జరుగుతోంటే నోరు తెరిచి మాట్లాడలేని బీసీలకు మంత్రి పదవి ఇచ్చారు. ఈ మంత్రుల వల్ల బడుగు వర్గాలకు ఏం న్యాయం జరుగుతుంది..? రెడ్డి వర్గానికి చెందిన నలుగురిని జగన్ సామంత రాజులుగా చేసుకున్నారు. రాజ్యం రెడ్ల చేతుల్లో పెట్టారు. పవర్ లేని పదవులు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఇస్తే లాభమేముంది..? బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మంత్రులు గుండె మీద చేయి వేసుకుని ఆలోచించాలి. ఇంకెన్నాళ్లు రెడ్డిగారికి పి చేయాలని బడుగు వర్గాలకు చెందిన మంత్రులు ఆలోచించుకోవాలి. మా ప్రశ్నలకు సమాధానం చెప్పాకే మంత్రులు బస్ యాత్ర ప్రారంభించాలి.' అని అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు.

# వైఎస్సార్‌సీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యత


- గతంలో రాష్ట్ర చరిత్రలోనే కాదు, దేశ చరిత్రలో ప్రాధాన్యత ఇవ్వలేదు
-రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి,అక్టోబర్26 మన ప్రభుత్వంలో నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీ, నా మైనార్టీలకు కల్పించిన ప్రాధాన్యత ఈ రాష్ట్ర చరిత్రలోనే కాదు, దేశ చరిత్రలో కూడా మునుపెన్నడూ చూడనిది అన్నారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి.. అధికార పక్షం వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార యాత్రపై ఆ పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పందించారు. ఈ నాలుగేళ్లలో జరిగిన సామాజిక న్యాయాన్ని బస్సు యాత్రలో ఎలుగెత్తి చాటాలని, తద్వారా రాబోయే రోజుల్లో పెత్తందారులతో జరిగే యుద్ధంలో పేదవాడి విజయానికి బాటలు వేయాలని ఆకాంక్షించారు.. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రగతిని ఒక హక్కుగా మన ప్రభుత్వం వారికి అందించింది. 53 నెలల కాలంలో రూ. 2.38 లక్షల కోట్ల డీబీటీలో 75శాతం ఈ వర్గాలకు చేరడమే దీనికి నిదర్శనంగా చెప్పుకొచ్చారు. చట్టం చేసి నామినేటెడ్ పదవుల్లో 50శాతం ఈ వర్గాలకు ఇస్తూ పట్టంకట్టిన ప్రభుత్వంకూడా మనదే అన్నారు సీఎం జగన్.. పెత్తందారీ పోకడలున్న వ్యక్తులు, శక్తులు అడుగడుగునా అడ్డుపడ్డా ఎక్కడా వెనకడుగు వేయలేదన్నారు. రాబోయే రోజుల్లోకూడా పెత్తందారులకు, పేదలకు మధ్య యుద్ధం జరగబోతోందన్నారు. ఈరోజు నుంచి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "సామాజిక సాధికార యాత్ర" ద్వారా వీరంతా ఏకమై మన ప్రభుత్వంలో జరిగిన సామాజిక న్యాయాన్ని ప్రతిధ్వనించాలి.. పేదవాడి విజయానికి బాటలు వేయాలి. దాదాపు 60 రోజులకు పైగా సామాజిక సాధికర బస్సు యాత్రలు జరుగుతాయని.. రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల్లో బస్సు యాత్రలు జరుగుతాయి.. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తారని.. ప్రతీ రోజు సాయంత్రం ఆయా ప్రాంతాల్లో బహిరంగ సభలు నిర్వహిస్తాం అన్నారు.. ఈ సభలకు స్థానిక ఎమ్మెల్యే లేదా పార్టీ కన్వీనర్ అధ్యక్షత వహిస్తారు.. నేతల ఉపన్యాసాలు ఉంటాయని వెల్లడించారు..

# సంపాదకీయం

## ఎన్నికల్లో కార్పోరేట్ ఆస్పత్రుల దోపిడీపై చర్చించాలి !



దేశంలో వైద్యం అత్యంత ఖరీదైన సరుకుగా మారింది. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేస్తున్నామని చెబుతున్నా.. ప్రైవేట్ ఆస్పత్రికి పోనిదే ప్రాణం దక్కడం లేదన్న భావన బలపడింది. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తే..ఆరోగ్యశ్రీల పేరుతో కార్పోరేట్ ఆస్పత్రులకు సంతర్పణ తప్పేది. కానీ ఈ తరహా పద్దతిలో పాలకులు ఆలోచన చేయడం లేదు. ఇటు ఆస్పత్రులను కార్పోరేట్‌కు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని చెబుతూనే..వందలకోట్లు కార్పోరేట్ ఆస్పత్రుల కు తగలేస్తున్నారు. ఇదంతా కేవలం కార్పోరేట్ గద్దలను పోషించడానికి తప్ప మరోటి కాదు. ఎన్నికలు జరుగుతన్న వేళ వైద్యారోగ్యంపై ఎవ్వరూ మాట్లాడడం లేదు. ప్రజలు కూడా ఎక్కడా తమ సమస్యలను ప్రస్తావించడం లేదు. ఆరోగ్యశ్రీలో లిమిట్ పెంచాలన్న ఆలోచనలు తప్ప పేదలకు గ్రామస్థాయికి వైద్యాన్ని తీసుకుని వెళ్లాలన్న ప్రకటనలు ఖచ్చితమైన హామీల రూపంలో రావడం లేదు. విద్య,వైద్యం విషయంలో పాలకులకు దూరదృష్టి లేకుండా పోయింది. కనీసం ఎన్నికల్లో దీనిపై చర్చించాలి. కార్పోరేట్ దోపిడీని ప్రజలే చర్చించాలి. వీటి దోపిడీకి ముకుతాడు వేయగలగాలి. లేకుంటే దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోతుంది. దేశంలో ప్రతి సంవత్సరం 29 లక్షల కోట్ల రూపాయల వైద్య వ్యాపారం జరుగుతోంది. ఇందులో తెలుగు రాష్ట్రాల్లో కూడా వేల కోట్ల రూపాయలను ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రభుత్వం తగలేస్తున్నది. కార్పోరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య సేవలు ప్రజలకు అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ ప్రజల జేబులు ఖాళీ కానిదే వైద్యం అందడం లేదు. ఈ క్రమంలో లెక్కలు వేస్తే పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు తమ ఆదాయంలో సుమారు 35నుండి 41శాతం వైద్యం కోసం ఖర్చు చేస్తున్నట్లు గణాంకాలు చెబుతు న్నాయి. విద్యా, వైద్య రంగాల నుండి ప్రభుత్వం తప్పుకోవడం పెరిగేకొద్దీ ప్రజలపై భారాలు మరింతగా పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ పేరుతో ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రులకు వేలకోట్ల రూపాయ లు దోచి పెడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు విద్యా వైద్యం ప్రైవేటీ కరణకే తోడ్పడుతున్నాయి. దీనికితోడు ఎవరైనా కార్పోరేట్ ఆస్పత్రికి వెళ్లి డాక్టర్‌కు చూపించుకోవాల నుకుంటే..కనీసం 25 నుంచి 50 వేల వరకు వివిధ రూపాల్లో పరీక్షల పేరుతో గుంజుతున్నాయి. పేదలు వైద్యం కోసం అప్పుల మీద ఆధారపడుతున్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్య సేవలు పొందడానికి అనుమతి వచ్చే లోపుగానే వివిధ రకాల పరీక్షల పేరుతో ప్రైవేట్ ఆసుపత్రులు వేల రూపాయలు రోగుల నుండి లాగేస్తున్నారు. తమ ఆదాయం కంటే ఖర్చులు పెరగడం వల్ల పేద, దిగువ మధ్యతరగతి ప్రజలు తమకున్న చిన్న ఇల్లు, కొద్దిపాటి భూమి, ఇతర ఆస్తులను కోల్పోయి మరింతగా పేదరికంలోకి దిగజారు తున్నారు. మందుల మీద చేసే ఖర్చుల వల్ల దేశంలో 3.4 కోట్ల మంది ప్రజలు దారిద్ర్యంలోకి నెట్టబడు తున్నారని అంచనాలు ఉన్నాయి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం అంటే ప్రజల మానసిక, శారీరక శ్రమలను కాపాడు కోవడమే. ప్రజలు ఆరోగ్యంగా ఉండడం అంటే... సమజాం ఆరోగ్యంగా ఉందని గుర్తించాలి. అందుకనే ప్రభుత్వాలే ఆసుపత్రుల నిర్వహణ బాధ్యతను స్వీకరించాయి. వైద్య రంగంలో ప్రైవేట్ వైద్యం చాలా కాలం నుండి ఉన్నప్పటికీ అది చాలా తక్కువ మోతాదులో పట్టణాలు లేదా మహానగరాల్లో ఉండేది. ప్రైవేటీకరణ విధానాలే పాలకుల విధానాలుగా మారడంతో ప్రైవేట్ నర్సింగ్ హోమ్‌లకు బీజంపడింది. వీటికి ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడం పెరిగి వైద్యం పెద్ద వ్యాపారంగా మారింది. ఆ తర్వాత ఈ రంగంలోకి గద్దల లాంటి పెద్ద కార్పొరేట్ కంపెనీలు చొరబడ్డాయి. ప్రజలకు ఆరోగ్యాన్ని అందించాలనే స్ఫూర్తి నీరుగారిపోయింది. కార్పోరేట్ హాస్పటల్స్ వ్యాపారం వేగంగా విస్తరించింది. ఈ ఆసుపత్రుల నిర్మాణానికి బ్యాంకు రుణాలు, నిర్వహణ కోసం విద్యుత్ రాయితీలు, నీటి వాడకంపై సబ్సిడీలు, యంత్రాల దిగుమతులకు ప్రత్యేక రాయితీలు కల్పించి వీటిని ప్రభుత్వాలు పెంచి పోషించాయి. ఇవి బతికి బట్టకట్టి బలపడాలంటే ప్రభుత్వ ఆసుపత్రులను చంపేయాలి. అందుకోసం తగినంత సిబ్బందిని నియమించక పోవడం, మందులు, పరికరాలు అందించక పోవడం, నిధులు కోత కోయడం ఒక విధానంగా ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ఇన్ని చేసినా ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రుల మీద నమ్మకం కొనసాగింది. కారణం అక్కడ ఉచితంగా వైద్యం అందడమే కాక నిపుణులైన వైద్యులు, సిబ్బంది ఉండడం. ప్రైవేట్ రంగం పట్ల వున్న భయం కూడా ఓ కారణంగా చూడాలి. ఈ భయాన్ని పోగొట్టేందుకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఉన్నత వైద్యాన్ని ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా పొందడానికి విధానాలను మార్చారు. దీంతో ఇక వారి దోపిడీకి అడ్డూ అదుపులేకుండా పోతోంది. వేలకోట్లను ఎలా ఆదా చేయాలో ఆలోచించని పాలకులు వారికి ఎలా ఈ వేలకోట్లను అందించాలా అన్న దాని నుంచే కార్పోరేట్ వైద్యం కోసం ఆరోగ్యశ్రీ లాంటి పథకాలను మరింత వేగంగా అమలు చేస్తున్నారు. ఎన్నికలు జరుగుతున్న వేళ ఈ దోపిడీపై చర్చ జరగడం లేదు. పలు సేవలను ఈ పథకం ద్వారా ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం పొందడానికి అవకాశం కల్పించడంతో ప్రజలకు కూడా కార్పోరేట్ వైద్యంపై మోజు పెరిగింది.

# బిజెపి నుంచి పెరుగుతున్న నిష్క్రమణలు

- రాజగోపాల్ తరవాత మరి కొందరు అంటూ ప్రచారం
- కమలదళంలో కానరాని ఎన్నికల ఉత్సాహం
- జనసేనతో పొత్తు గాడిన పెడుతుందా అన్న అనుమానం




హైదరాబాద్/న్యూఢిల్లీ,అక్టోబరు 26 బిజెపి నుంచి ఒక్కొక్కరే జారుకుంటున్నారు. పార్టీలో ఎంతో ఉత్సాహంగా చేరారో అంతే కసితో బయటకు వెళ్లిపోతున్నారు. తాజాగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా పార్టీని వీడారు. ఆయన బాటలో మరికొందరు పార్టీని వీడుతారన్న ప్రచారం ఉంది. బిఆర్‌ఎస్‌కు బిజెపి ప్రత్యామ్నాయం కాదన్న ఒకేఒక్క కారణంతో వీరు పార్టీని వీడుతున్నారు. బిజెపిలో చేరి బిఆర్‌ఎస్ అవినీతికి వ్యతిరేకంగా పోరాడాలన్న ఆశతో వచ్చిన వారికి, బిజెపి తీరు అశనిపాతంలా మారింది. బండి సంజయ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఇతర పార్టీల నుంచి సీనియర్ నేతల వలసలు ఉండేవని గుర్తుచేసుకుంటున్నారు. బండి సంజయ్‌ని పక్కన పెట్టాక.. నిష్క్రమణలు పెరుగుతున్నాయని చెబుతు న్నారు. ఇప్పటికే మాజీ మంత్రి చంద్రశేఖర్, సీనియర్ నేతలు యెన్నం శ్రీనివాసరెడ్డి, జిట్టా బాలకృష్ణారెడ్డి, సునీల్‌రెడ్డితోపాటు.. పలువురు నేతలు బీజేపీకి 'రాంరాం' చెప్పేశారు. ఇక కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కూడా తన నిష్క్రమణపై స్పష్టతనివ్వగా.. ఆ బాటలోనే విజయ్‌శాంతి కూడా ఉన్నారనే ప్రచారం జరుగు తోంది. ఎన్నికల వేళ నిష్క్రమణలే తప్ప.. చేరికల్లేకపోవడంతో బీజేపీలో సంక్షోభం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఇక పరువు ఎలాగూ పోయింది. అయినా బిజెపి మాత్రం బింకం తగ్గించడం లేదు. జనసేనతో కలసి తెలంగాణలో జట్టుకట్టి పోటీ చేయాలనకుంటోంది. తాజాగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విషయంలో జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్, బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను ఢిల్లీలో కలిశారు. తెలంగాణలో బీజేపీ – జనసేన పార్టీల పొత్తు, సీట్ల సర్దుబాటుపై వీరు చర్చించారని అంటున్నారు. ఇప్పటికే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి, బీజేపీ ఎంపీ లక్ష్మణ్.. పవన్ కల్యాణ్‌ను కలిసి తెలంగాణలో బీజేపీకి మద్దతివ్వాలని కోరిన సంగతి తెలిసిందే. జనసేనతో పొత్తుతో ముందుకు వెళతామని ఎంపి లక్ష్మణ్ కూడా ఇప్పటికే ప్రకటించారు. అటు తెలంగాణలో పోటీ చేయాలని జనసేన కూడా రెడీగా ఉన్నట్లు ప్రకటించడంతో.. ఇక రెండు పార్టీల మధ్య పొత్తు ఖాయం అనుకోవాల్సిందే. బీజేపీ అధిష్ఠానం నుంచి జనసేన నేత పవన్ కళ్యాణ్ కు పిలుపు రావడంతో హుటాహుటిన ప్రత్యేక విమానంలో పవన్ కళ్యాణ్ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. అమిత్ షా, నడ్డాతో సమావేశం అయ్యారు. ఇకపోతే బిజెపి రెండో జాబితా ఆలస్యానికి కారణం జనసేనతో పొత్తు అని అంటున్నారు. జనసేనతో బీజేపీ సీట్ల పంపకం విషయంలో ఎటూ తేలకపోవడం కూడా బీజేపీ ఆశావహుల్లో ఉత్కంఠను రేపుతోంది. సీట్ల పంపకాలు తేలితే.. అసంతృప్తులు ఇంకా పెరుగుతాయనే ఆందోళన బీజేపీ అగ్రనేతల్లో ఉంది. తెలంగాణలో 20 స్థానాలను తమకు కేటాయించాలని జనసేన కోరినట్లు తెలుస్తోంది. అందులో ఖమ్మం, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి వంటి నియోజకవర్గాల విషయంలో బీజేపీ అధిష్ఠానం సుముఖంగా ఉన్నా.. ఆయా స్థానాల్లో అసంతృప్తులు కొత్త తంటాలను తెచ్చిపెడతారనే ఆందోళనలు వ్యక్తమవుతున్నట్లు సమాచారం. బిజెపి, జనసేనల పొత్తు కేవలం బిఆర్‌ఎస్‌కు మేలుచేసేదిగా, కాంగ్రెస్‌ను నిలువరించే చర్య అని, కాంగ్రెస్ గెలుపు ఖాయంతో బిజెపి ఇలాంటి ఎత్తులు వేస్తోందని పిసిసి చీఫ్ రేవంత్ ఆరోపిస్తున్నారు. బిజెపి వారు ఎంతగా బిఆర్‌ఎస్‌కు మద్దతు తెలిపితే..కాంగ్రెస్ అంత బలంగా మరింత ముందుకు వెళుతుందని అన్నారు. భారత ఎన్నికల చరిత్రలోనే.. అత్యంత ఖరీదైన పోలింగ్‌గా మునుగోడు ఉప ఎన్నిక ఖ్యాతి గడించింది. అక్కడ రాజగోపాల్‌రెడ్డిని రాజీనామా చేయించి పోటీ చేయించడం ద్వారా బిజెపి తలకు బొప్పి కట్టింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించాలంటే.. బీజేపీ నాయకత్వానికి కొత్త చిక్కులు వచ్చిపడుతున్నాయి. ఒక్కొక్కరే పార్టీని వీడడం ఒకటయితే..కొందరు మాత్రం పెద్దగా పోటీకి ఇష్టపడడం లేదు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసాక చూద్దాంలే అన్న రీతిలో అగ్రనేతలు పోటీకి విముఖత చూపుతున్నారన్న ప్రచారం కూడా ఉంది. తొలిజాబితా పై అసంతృప్తులు పెరుగుతుండడం, పార్టీలోంచి నిష్క్రమణలే తప్ప.. చేరికల్లేకపోవడం వంటి పరిణామాలు అధిష్ఠానానికి శిరోభారంగా మారుతున్నాయి. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అంబర్‌పేట నుంచి అసెంబ్లీ ఎన్నికల బరిలో ఉంటారని ప్రచారం జరిగింది. అయితే.. తొలిజాబితాలో ఆయన పేరు లేకపోవడంతో.. లోక్‌సభ ఎన్నికల్లో పోటీకే ఆయన మొగ్గుచూపుతున్నారనే విషయం వెలుగులోకి వచ్చింది. శాసనసభ ఎన్నికల్లో గెలుపోటములను పక్కనపెడితే.. ఇప్పు డు చేసే ఖర్చుకు తోడు.. లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ ఖర్చు తప్పదనే భావనతో వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాతీర్పు అనుకూలంగా ఉంటే అప్పుడు లోక్‌సభపై దృష్టి పెట్టవచ్చని భావిస్తున్నారు. నిజానికి బండి సంజయ్ కూడా లోక్‌సభకే మొగ్గుచూపి.. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతా తిరిగి ప్రచారం చేయాలని భావించారు. అయితే.. తొలి జాబితాలో బండి సంజయ్ పేరును కరీంనగర్ అసెంబ్లీ స్థానానికి ప్రతిపాదించ డంతో ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు సమాచారం. సీనియర్ నేతలు డీకే అరుణ, జితేందర్‌రెడ్డి కూడా తాము లోక్‌సభ ఎన్నికల్లోనే పోటీ చేస్తామని చెబుతున్నారు. ఈ కారణంగా గద్వాల, మహబూబ్‌నగర్ స్థానాల్లో అభ్యర్థుల ఖరారు పెండింగ్‌లో పడిందని తెలుస్తోంది. ఇక కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కూడా శస్త్రచికిత్స కారణంగా తాను అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోనని పేర్కొన్నట్లు పార్టీవర్గాలు చెబుతున్నాయి. ఓ నివేదిక ప్రకారం తెలంగాణలో బీజేపీకి రెండంకెల స్థానాలు రావడం కూడా కష్టమేనని పేర్కొన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే సీనియర్ నేతలు అసెంబ్లీ బరిలోకి దిగేందుకు ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది. ఈ కారణాలతోనే బీజేపీ రెండో జాబితా ఆలస్యమవుతోందని స్పష్టమవుతోంది. ఇక వేములవాడ నుంచి మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు కుమారుడు వికాస్‌రావు, సంగారెడ్డిలో దేశ్‌పాండే, హుస్నాబాద్‌లో బొమ్మ శ్రీరామ్ పేర్లతోపాటు.. నారాయణ్‌ఖేడ్, పలు ఉత్తర తెలంగాణ నియోజకవర్గాల్లో బండి సంజయ్ సూచించిన పేర్లను బీజేపీ అధిష్ఠానం తొలిజాబితాలో పరిగణనలోకి తీసుకోలేదు. దీన్ని బండి సంజయ్ అవమానంగా భావిస్తున్నారని విశ్వసనీయవర్గాలు చెబుతున్నాయి.

# మజ్లిస్ పోటీ చేసే స్థానాలపై ఉత్కంఠ

- కాంగ్రెస్‌కు నష్టం చేసేలా ఎంఐఎం ప్లాన్
- రాజకీయ వర్గాల్లో సర్వత్రా చర్చ
- రాజకీయాల్లోకి వస్తోన్న అక్బర్ కొడుకు

హైదరాబాద్,అక్టోబరు 26: బిజెపికి బి టీమ్‌గా పలు రాష్ట్రాల్లో పోటీ చేస్తోందన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న మజ్లిస్ తెలంగాణలో అనుసరించబోయే వ్యూహం ఏంటన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. మజ్లిస్ పార్టీ ఆనవాయితీకి భిన్నంగా హైదరాబాద్ దాటి అనేక రాష్ట్రాల్లో పోటీకి దిగుతుంది. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలోని ఇతర జిల్లాల్లో పోటీ చేస్తుందా లేదా అన్నది కూడా ఆసక్తిగా మారింది. బిజెపితో ఉన్న అవగాహన మేరకు రాష్ట్రంలో పుంజుకుంటున్న కాంగ్రెస్‌కు నష్టం చేకూర్చడానికి సిద్దపడుతుందా అన్న చర్చ సాగుతోంది. ముస్లిం డామినేషన్ ఉన్న ప్రాంతాల్లో పోటీ చేస్తే అది బిఆర్‌ఎస్‌కు నష్టం చేకూరుస్తుంది. ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, సంగారెడ్డిలతో పాటు పలు ప్రాంతాల్లో ముస్లిం మైనార్టీలకు ఆధిక్యం ఉంది. గతంలో పోటీ చేసిన సీట్లలోనే పోటీ చేయాలని కొత్త సీట్లలో వద్దని ఎంఐఎం పార్టీకి బిఆర్‌ఎస్ కూడా హితవు చేసిందని సమాచారం. తెలంగాణలో ఎన్నికల హడావుడి ప్రారంభం కాగానే ఈసారి అధిక సీట్లలో పోటీ చేస్తామని మజ్లిస్ పార్టీ ప్రచారం జరిగింది. గతంలో మజ్లిస్ కేవలం 8 సీట్లలో పోటీ చేసి 7 సీట్లు గెలిచిన సంగతి తెలిసిందే. ఈసారి పోటీ చేసే స్థానాలు రెండంకెల సంఖ్యలో ఉంటాయనే ప్రచారం జరుగుతోంది. ముస్లిం ఓటు బ్యాంకు ఉన్నచోట అభ్యర్థిని నిలబెట్టడం ద్వారా కాంగ్రెస్‌ను నష్టపరచి, బీఆర్‌ఎస్‌కు లబ్ధి చేకూర్చేందుకు మజ్లిస్ పార్టీ ప్లాన్ చేస్తోందని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. గత పదేళ్లలో దేశవ్యాప్తంగా ఎక్కడ ఎన్నికలు జరిగినా అక్కడకి చేరుకుంటున్న మజ్లిస్ తెలంగాణ వైఖరిపై సర్వత్రా ఆసక్తగా మారింది. మహారాష్ట్ర, గుజరాత్, బిహార్, ఉత్తరప్రదేశ్, కర్ణాటక లాంటి రాష్ట్రాల్లో మజ్లిస్ పార్టీ పోటీ చేసి పొందిన లాభం కన్నా బీజేపీకే లబ్ధి చేకూర్చిందనే అభిప్రాయాలు ఉన్నాయి. ఇతర రాష్టాల్లో మజ్లిస్ పార్టీ పోటీ చేయడం పార్టీకి లాభం చేకూర్చిందని ఎంఐఎం నేతలు కూడా భావిస్తున్నారు. ఇతర రాష్టాల్లో ముస్లిం ఓటు బ్యాంకును కొల్లగొడుతోందని, ఆ పార్టీ పోటీచేసిన చోట కాంగ్రెస్, ఇతర సెక్యులర్ పార్టీలు నష్టపోయి బీజేపీకి లబ్ధి చేకూరుతోందన్న అనుమానాలు పెరుగుతూ వచ్చాయి. దశాబ్ద కాలంగా ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా



మజ్లిస్‌కు ఎన్ని సీట్లు వచ్చాయనే దానికన్నా ఆ పార్టీ వల్ల బీజేపీకి ఎన్ని ఎక్కువ సీట్లు వచ్చాయనే ప్రచారం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకుంటోందన్న ప్రచారంతో అప్రమత్తమైన మజ్లిస్ ఇతర నియోజకవర్గాల్లోనూ పోటీకి సిద్ధం కావడం సందేహాలకు మరింత బలం చేకూరస్తోంది.

ఇకపోతే అన్ని పార్టీల్లో లాగానే అగ్రనేతలు తమ నేతలను రంగంలోకి దింపుతున్నారు. ఈ క్రమంలో ఒవైసీ కుటుంబం నుంచి ఈ ఎన్నికల్లో మూడో తరం రాబోతోంది. ఎంఐఎం శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ తన కుమారుడు డాక్టర్ నూరుద్దీన్ ఒవైసీని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో రంగంలోకి దింపబోతున్నారు. అక్బర్ సోదరుడు, పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ సైతం ఇందుకు అంగీకారం తెలపడంతో ఆయన పోటీ ఖాయమైంది.

# ప్రపంచ కప్‌లో మరో ఆసక్తికరపోరు

లక్నో,అక్టోబర్26 వన్డే ప్రపంచకప్ 2023లో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా మరో ఆసక్తికర పోరుకు సిద్ధమైంది. ఈ ఆదివారం లక్నో వేదికగా జరిగే మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్‌తో టీమిండియా అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌లోనూ విజయం సాధించి సెమీస్ బెర్త్‌ను ఖరారు చేసుకోవాలని రోహిత్ సేన భావిస్తోంది. మరోవైపు ఘోర పరాజయాలతో చతికిలపడిన ఇంగ్లండ్‌కు సెమీస్ రేసులో నిలవాలంటే ప్రతీ మ్యాచ్ గెలవడం ముఖ్యం. ఈ క్రమంలోనే టీమిండియాను ఓడించి తమ జైత్రయాత్రను కొనసాగించాలని ఆ జట్టు భావిస్తోంది. దాంతో ఇరు జట్ల మధ్య పోరు ఆసక్తికరంగా మారింది. ఇక న్యూజిలాండ్‌తో మ్యాచ్‌కు దూరమైన హార్దిక్ పాండ్యా ఈ మ్యాచ్‌తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉంది. బంగ్లాదేశ్‌తో మ్యాచ్ సందర్భంగా హార్దిక్ పాండ్యా చీలమండకు గాయమైంది. దాంతో అతను ఎన్‌సీఏకు వెళ్లి చికిత్స తీసుకున్నాడు. పాండ్యా గైర్హాజరీలో సూర్యకుమార్ యాదవ్, మహమ్మద్ షమీ బరిలోకి దిగారు. పాండ్యా గైర్హాజరీలో టీమిండియాకు ఎక్స్‌ట్రా బౌలింగ్ ఆప్షన్‌తో పాటు బ్యాటింగ్ డెప్త్ లేకుండా పోయింది. షమీ కోసం శార్దూల్ ఠాకూర్‌ను తప్పించాల్సి వచ్చింది. మహమ్మద్ షమీ ఐదు వికెట్లతో సత్తా చాటినా.. ఆరో బౌలింగ్ ఆప్షన్ లేకపోవడం రోహిత్‌కు ఇబ్బంది అయ్యింది. హార్దిక్ రీఎంట్రీ ఇవ్వనుం డటంతో సూర్యకుమార్ యాదవ్‌పై వేటు పడనుంది. ఐదు వికెట్లతో సత్తా చాటిన షమీని పక్కనపెట్టడం రోహిత్‌కు సమస్యగా మారింది. లక్నో పిచ్ నెమ్మదిగా ఉండనున్న నేపథ్యంలో ఎక్స్‌ట్రా స్పిన్నర్‌తో ఆడుతుందా? లేక పేసర్‌తో బరిలోకి దిగుతుందా? అనేది చూడాలి. పిచ్ కండిషన్స్‌పై ఈ నిర్ణయం ఆధారపడి ఉంది. ఎక్స్‌ట్రా స్పిన్నర్ అవసరమైతే అశ్విన్ తుది జట్టులోకి వస్తాడు. పేసర్‌తోనే ఆడాల్సి వస్తే మాత్రం షమీనే కొనసాగిం చనున్నారు. బ్యాటింగ్ డెప్త్ లేకుండానే బరిలోకి దిగే అవకాశం ఉంది. హార్దిక్ కోలుకోకపోతే మాత్రం.. సూర్యనే కొనసాగనున్నాడు. మిగతా జట్టులో పెద్దగా మార్పులు ఉండే అవకాశం లేదు. వరల్డ్ కప్ టోర్నీలో

జోరుగా ముందుకు సాగాలంటే ఇంగ్లండ్‌తో జరిగే మ్యాచ్‌లో గెలవడం భారత్‌కు చాలా కీలకం. ఇప్పుడు అతను లేకపోవడంతో జట్టుకు మూడు పెద్ద సమస్యలు వచ్చాయి. భారత్ ఆడే మిగతా మ్యాచుల్లో ఇంగ్లండ్ మ్యాచ్ టఫ్ అని చెప్పాలి. ఇలాంటి మ్యాచులో గెలవాలంటే జట్టులో బ్యాలెన్స్ చాలా ముఖ్యం. టీమిండియాలో ఆ బ్యాలెన్స్ చక్కగా మెయింటైన్ చేయాలంటే పాండ్యా ఎంతో కీలకం. ఇప్పుడు అతను లేకపోవడంతో టీం బ్యాలెన్స్ దెబ్బతినేలా ఉంది. కివీస్‌పై షమీ చెలరేగడంతో ఈ లోపం ఎవరికీ కనిపించ లేదు. మళ్లీ అలాంటి ప్రదర్శనే షమీ నుంచి ఆశించడం అతిశయోక్తి అవుతుంది. ఇక పాండ్యా స్థానంలో జట్టులోకొచ్చిన సూర్యకుమార్ యాదవ్ న్యూజిల్యాండ్‌పై పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అటు బ్యాటింగ్‌లో అనవసరమైన పరుగు కోసం ప్రయత్నించి పెవిలియన్ చేరాడు. ఇటు ఫీల్డింగ్‌లోనూ ఏమాత్రం ఆకట్టు కోలేదు. పాండ్యా చాలా మంచి ఫీల్డర్ కూడా. అలాంటి ప్లేయర్ స్థానాన్ని భర్తీ చేయడంలో సూర్య విఫలమ య్యాడనే చెప్పాలి. పాండ్యా పేస్ ఆల్ రౌండర్ కాబట్టి అతడు జట్టులో ఉంటే మరో స్పిన్నర్‌ను తీసుకునే అవకాశం టీమిండియాకు ఉంటుంది. పాండ్యా లేకపోతే జట్టులో పేసర్ కొరత ఏర్పడుతుంది. దాంతో మరో పేసర్‌ని తీసుకోవాల్సి వస్తుంది. శార్దూల్, షమీ ఇద్దరిలో ఎవర్ని తీసుకున్నా.. స్పిన్ విభాగాన్ని పటిష్ఠం చేసుకోవడం కష్టంగా మారుతుంది. అలా కాకుండా స్పిన్నర్‌ను తీసుకుంటే పేస్ బౌలింగ్ పదును తగ్గుతుంది.

# ఆ అఫ్గానీయులు వెళ్లిపోవాల్సిందే..!

## డెడ్‌లైన్ వేళ పాక్ స్పష్టీకరణ

ఇస్లామాబాద్: అనుమతి లేకుండా తమ దేశంలోకి వచ్చిన అఫ్గానీయులు వెంటనే తమ దేశం విడిచి వెళ్లిపోవాలని పాకిస్థాన్ ఇటీవల ఆదేశించిన విషయం తెలిసిందే.ఇది తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘనే అని ఐరాస ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ.. ఇస్లామాబాద్ తన నిర్ణయంపై ముందుకెళ్తోంది. గడువు పొడిగింపు (నవంబరు 1) ప్రసక్తే లేదని దేశ అంతర్గత వ్యవహారాలశాఖ మంత్రి సర్ఫరాజ్ బుగ్తీ స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే గడువు దాటినా.. ఇంకా ఇక్కడే ఉండేవారిని అరెస్టు చేసి, తరలించేందుకు వీలుగా కేంద్రాలు ఏర్పాటు చేస్తోంది.స్థానికంగా మూడు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు బలూచిస్థాన్ ప్రభుత్వ ప్రతినిధి జన్ అచక్జాయ్ తెలిపారు. తమ ప్రాంతంలోనూ మూడు కేంద్రాలు ఉంటాయని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్ తాత్కాలిక ముఖ్యమంత్రి అజం ఖాన్ చెప్పారు. దేశం విడిచి వెళ్లిపోవాలని హుకుం జారీ చేసినప్పటినుంచి దాదాపు 60 వేల మందికి పైగా అఫ్గాన్లు స్వదేశానికి తిరిగి వెళ్లినట్లు ఆయన చెప్పారు.మా దేశం విడిచి వెళ్లిపోండి.. 17లక్షల మందికి పాకిస్థాన్ హుకుం!అఫ్గాన్‌ను 2021లో తాలిబన్లు ఆక్రమించుకున్న తర్వాత లక్షలాదిమంది పాకిస్థాన్‌కు శరణార్థులుగా వచ్చారు. ఐరాస నివేదిక ప్రకారం.. దాదాపు 13 లక్షల మంది అఫ్గాన్ పౌరులు శరణార్థులుగా నమోదు చేసుకున్నారు. మరో 8.8 లక్షల మంది శరణార్థులుగా ధ్రువీకరణ పొందారు. మరో 17 లక్షల మంది అక్రమంగా తమ దేశంలోకి చొరబడ్డారని మంత్రి సర్ఫరాజ్ బుగ్తీ ఇటీవల పేర్కొన్నారు. అక్రమంగా వచ్చినవారంతా నవంబర్ 1నాటికి తమ దేశం విడిచి పోవాలని ఆదేశించారు. లేదంటే భద్రతా బలగాల సాయంతో వారిని గుర్తించి.. బలవంతంగా బహిష్కరిస్తామన్నారు. మరోవైపు.. అఫ్గానిస్థాన్ ప్రజలపై పాకిస్థాన్ ఉక్కుపాదం మోపడాన్ని ఐరాస ఇప్పటికే తీవ్రంగా ఖండించింది. దాదాపు 17 లక్షలకుపైగా అఫ్గాన్ శరణార్థులను బలవంతంగా స్వదేశానికి తరలించే ప్రక్రియను ఆ దేశం చేపట్టడాన్ని తప్పుపట్టింది. ఇది తీవ్ర మానవ హక్కుల ఉల్లంఘన అని పేర్కొంది. దీంతో కుటుంబాలు వేరు పడతాయని, మైనర్లపైనా తీవ్ర ప్రభావం పడుతుందని హెచ్చరించింది.




## నెలవారీ 10కోట్ల యూజర్లను సంపాదించిన సంస్థ!

మెటా సంస్థలో భాగంగా ఉన్న ఇన్‌స్టాగ్రామ్ థ్రెడ్స్ నెలవారీగా దాదాపు 100 మిలియన్ల(10కోట్లు) వినియోగదారులను చేరుకున్నట్లు కంపెనీ వ్యవస్థాపకుడు జుకర్‌బర్గ్ ప్రకటించారు. ఇటీవల కంపెనీ త్రైమాసిక ఆదాయాల గురించి మాట్లాడుతున్నపుడు ఈ విషయాన్ని చెప్పారు. సానుకూలంగా సంభాషణలు సాగించేందుకు చేసే ప్రయత్నంలో భాగంగా కంపెనీ ఈ టూల్‌ను తీసుకొచ్చిందన్నారు. ఇన్‌స్టాథ్రెడ్‌లు రానున్న రోజుల్లో మరింత వేగంగా ప్రజల్లోకి వెళ్తాయని మెటా సీఎఫ్ఓ సుసాన్ లి అన్నారు. ఇన్‌స్టాగ్రామ్ వార్తలకు వ్యతిరేకం కాదని, సంబంధిత ప్లాట్‌ఫామ్‌లో థ్రెడ్‌లు వార్తలను విస్తరించట్లేదని ఇన్‌స్టా ప్రతినిధి ఒకరు చెప్పారు.



# త్వరలో మార్కెట్లోకి 4 కొత్త SUV లు..

## ఫీచర్స్ గురించి తెలిస్తే షాక్ అవుతారు..

కార్ల వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో లకు డిమాండ్ పెరిగిపోతుంది. ఈ నేపథ్యంలో కొన్ని కంపెనీలు ప్రత్యేకంగా ఎస్ యూవీలను మాత్రమే తయారు చేస్తున్నాయి.

లార్జ్ స్పేస్ తో పాటు బాహుబలి ఇంజిన్ కలిగి ఆకర్షించే డిజైన్ లతో కూడిన ఎస్ యూవీలు అందుబాటులోకి ఇప్పటికే వచ్చాయి. అయితే త్వరలో మరో 4 అప్డేట్ ఫీచర్స్ తో కలిసి ఎస్ యూవీలు మార్కెట్లోకి రాబోతున్నాయి. ఆ మోడల్స్ గురించి తెలుసుకుందాం..




మహీంద్రా అండ్ మహీంద్రా నుంచి త్వరలో రాబోతుంది బొలెరో నియో ప్లస్. ఇప్పటికే నియోప్లస్ పేరుతో అంబులెన్స్ ను రిలీజ్ చేసింది. లేటేస్ట్ బొలెరో నియో ప్లస్ ఈ ఏడాది చివరినాటికి రిలీజ్ చేయనున్నారు. 2.2 లీటర్ డీజిల్ ఇంజిన్ ను కలిగిన ఇది 120 బీహెచ్ పీ పవర్ ను అందిస్తుంది. 6 స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్ తో పాటు టచ్ స్క్రీన్ సిస్టమ్, బ్లూటూత్ కనెక్టివిటీ వింగ్ మిర్రర్స్, డ్యూయల్ ఎయిర్ బ్యాగ్స్ ఉన్నాయి.

టయోటా పేరు చెప్పగానే ఇన్నోవా గుర్తుకు వస్తుంది. ఇప్పుడీ కంపెనీ కొత్తగా %ాఖం%ని తీసుకొస్తుంది. అదే టేజర్. 1.0 లీటర్ బూస్టర్ జెట్ పెట్రోల్, 100 బీహెచ్ పీ పవర్ తో పాటు 90 బీహెచ్ పీ పవర్ అనే రెండు ఇంజిన్ల ఆప్షన్ కలిగి ఉంది. పవర్ ట్రైనర్, డిజైన్ అన్నీ బ్రోంక్స్ వలె ఉంటాయి. మారుతి సుజుకీ ఫ్రాంటెక్స్ కాంపాక్ట్ క్రాసోవర్ రీ బ్యాడ్జ్ మోడల్ అయిన ఎస్ యూవీ లైనప్ ను విస్తరించడానికి సిద్ధంగా ఉంది.

టాటా నుంచి ఇప్పటికే రిలీజ్ అయిన పంచ్ విపరీతంగా ఆకట్టుకుంది. లేటేస్టుగా దీనిని ఎలక్ట్రిక్ వెహికల్ గా రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. బహుళ బ్యాటరీ ప్యాక్ లు, అనువైన ఛార్జింగ్ లతో ఉన్న దీనిని నెక్సాన్ ఈవీ లేదా టియాగో ఈవీ మోడల్ ను పోలి ఉంటుంది. దీనిని టాటా జెన్ 2 ఈవీ అర్కిటెక్చర్ పై తయారు చేశారు,

భారత మార్కెట్లో కియా కార్లు దూసుకుపోతున్నాయి. ఈ ఏడాది చివరి నాటికి ఈ కంపెనీ నుంచి సోనెట్ ఫేస్ లిఫ్ట్ ను రిలీజ్ చేయనున్నారు. ఇది ఆకర్షణీయమైన డిజైన్ తో పాటు బంపర్, ఎల్ ఈడీ డీఆర్ఎస్, ఫాక్స్ స్కిడ్ ప్లేట్లు, ఫాగ్ ల్యాంప్ లను కలిగి ఉన్నాయి. హెడ్ లైట్ యూనిట్లు ఆకర్షిస్తాయి. ఫ్రంట్ గ్రిల్ లో కొత్త ఇన్ సర్ట్ లను అమర్చారు.

# రైల్‌టెల్ కార్పొరేషన్ లో మేనేజర్,డిప్యూటీ మేనేజర్ పోస్టులు




దేశ రాజధాని ఢిల్లీలోని రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వివిధ విభాగాల్లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. అయితే ఈ ఉద్యోగాలకు అప్లయ్ చేసే ముందు శాలరీ, వయోపరిమితి,అర్హత,ఎంపిక ప్రక్రియ వంటి తదితర వివరాలను తెలుసుకోవడం ముఖ్యం.ఆ వివరాలను ఇక్కడ చూడండి

పోస్టుల వివరాలు

మొత్తం పోస్టుల సంఖ్య: 81

1. డిప్యూటీ మేనేజర్ (టెక్నికల్): 27 పోస్టులు

2. అసిస్టెంట్ మేనేజర్ (టెక్నికల్): 26 పోస్టులు

3. డిప్యూటీ మేనేజర్ (మార్కెటింగ్): 15 పోస్టులు

4. అసిస్టెంట్ మేనేజర్ (హెచ్‌ఆర్): 07 పోస్టులు
అసిస్టెంట్ మేనేజర్ (ఫైనాన్స్): 06 పోస్టులు

5. అసిస్టెంట్ మేనేజర్ (ఫైనాన్స్): 06 పోస్టులు

అర్హత

పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా,డిగ్రీ, పీజీ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉండాలి.అసిస్టెంట్ మేనేజర్ (టెక్నికల్): ఎలక్ట్రానిక్స్‌లో డిప్లొమా లేదా ఇంజినీరింగ్ బ్రాంచ్‌ల యొక్క ఏదైనా ఇతర కాంబినేషన్..ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్‌స్ట్రుమెంటేషన్ లేదా %వీ.ా.ఆ%(ఎలక్ట్రానిక్స్) లేదా ఎలక్ట్రానిక్స్‌లో సమానమైన బ్రాంచ్‌లలో ఒకటిడిప్యూటీ మేనేజర్ (టెక్నికల్) : ఎలక్ట్రానిక్స్‌లో డిప్లొమా లేదా ఇంజినీరింగ్ బ్రాంచ్‌ల యొక్క ఏదైనా ఇతర కాంబినేషన్.. ఎలక్ట్రానిక్స్ మరియు ఇన్‌స్ట్రుమెంటేషన్ లేదా %వీ.ా.ఆ%(ఎలక్ట్రానిక్స్) లేదా ఎలక్ట్రానిక్స్‌లో సమానమైన బ్రాంచ్‌లలో ఒకటి.

డిప్యూటీ మేనేజర్ (మార్కెటింగ్): మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (మార్కెటింగ్)
అసిస్టెంట్ మేనేజర్ (ఫైనాన్స్) : మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఫైనాన్స్)
అసిస్టెంట్ మేనేజర్ (హెచ్‌ఆర్): మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (%ు=)

ఎంపిక ప్రక్రియ

రాత పరీక్ష/ ఆప్టిట్యూడ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.

శాలరీ

అసిస్టెంట్ మేనేజర్ (టెక్నికల్): రూ.30,000–1,20,000
డిప్యూటీ మేనేజర్ (టెక్నికల్) : రూ.40,0001,40,000డిప్యూటీ మేనేజర్ (మార్కెటింగ్): రూ. 40,000–1,40,000అసిస్టెంట్ మేనేజర్ (హెచ్‌ఆర్): రూ.30,000–1,20,000అసిస్టెంట్ మేనేజర్ (ఫైనాన్స్): రూ.30,000–1,20,000వయోపరిమితిజి 21–30 ఏళ్ల మధ్య ఉండాలి
అప్లికేషన్ ఫీజు: రూ.1200. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు రూ.600.ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ11.11.2023.



# ఇంగ్లండ్ 'ఖేల్' ఖతం!

## లంక ముందు ఈజీ టార్గెట్

డిఫెండింగ్ ఛాంపియన్లుగా బరిలోకి దిగి అత్యంత చెత్త ప్రదర్శనతో వరుస ఓటములతో కుంగిపోతున్న ఇంగ్లండ్ మరోసారి విఫలమైంది. శ్రీలంకతో బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా జరుగుతున్న మ్యాచ్‌లో జోస్ బట్లర్ సారథ్యంలోని ఇంగ్లీష్ జట్టు..33.2 ఓవర్లలో 156 కే ఆలౌట్ అయింది. లంక బౌలర్లు సమిష్టిగా రాణించి ఇంగ్లండ్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేసి విజయానికి బాటలు పరుచుకున్నారు. ఇంగ్లండ్‌లో బెన్ స్టోక్స్.. ముక్కీమూలుగుతూ 73 బంతులాడి ఆరు బౌండరీల సాయంతో 43 పరుగులు చేసి టాప్ స్కోరర్ గా నిలిచాడు.బెంగళూరులోని చిన్నస్వామి వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్..ఇన్నింగ్స్‌ను ధాటిగానే ఆరంభించింది. ఓపెనర్లు డేవిడ్ మలన్ (28), జానీ బెయిర్ స్టో (30)లు తొలి వికెట్ కు 6.3 ఓవర్లలో 45 పరుగులు జోడించారు. కానీ అప్పుడే ఇంగ్లండ్ పతనం మొదలైంది. పతిరాన స్థానంలో జట్టులోకి వచ్చిన సీనియర్ ఆల్ రౌండర్ ఏంజెలో మాథ్యూస్.. మలన్‌ను ఔట్ చేశాడు. కొద్దిసేపటికే జో రూట్ (3) రనౌట్ అయ్యాడు. కసున్ రజిత వేసిన 13వ ఓవర్లో రెండో బంతికి బెయిర్ స్టో.. ధనంజయకు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఇంగ్లండ్ భారీ ఆశలుపెట్టుకున్న కెప్టెన్ జోస్ బట్లర్ (8) తో పాటు లియామ్ లివింగ్‌స్టోన్ (1)లు కూడా దారుణంగా విఫలమయ్యారు. ఈ ఇద్దరినీ లాహిరు కుమార వరుస ఓవర్లలో ఔట్ చేసి ఇంగ్లీష్ జట్టును కోలుకోనీయలేదు.

# ఎడారి దేశాన ఐపీఎల్ వేలం?

భారీగా ప్లాన్ చేస్తున్న బీసీసీఐ





వాస్తవానికి బీసీసీఐ గతేడాది వేలాన్ని ఇస్తాంబుల్ (టర్కీ) వేదికగా నిర్వహించాలని భావించింది. అందుకు గాను ఏర్పాట్లను కూడా పూర్తిచేసిందని వార్తలు వచ్చాయి.
కానీ చివరినిమిషంలో ఇస్తాంబుల్‌ను కాదని కేరళలోని కొచ్చి వేదికగా నిర్వహించిన విషయం తెలిసిందే.వచ్చే ఏడాది ఐపీఎల్ కంటే ముందే ఈ ఏడాది చివర్లో జరుగబోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలం ప్రక్రియను భారీగా నిర్వహించేందుకు బీసీసీఐ ప్లాన్ చేస్తోంది.
అంతర్జాతీయంగా ఈ లీగ్ కు క్రేజ్ పెరుగుతున్న నేపథ్యంలో ఈ ఏడాది ఐపీఎల్ వేలాన్ని ఎడారి దేశమైన దుబాయ్‌లో నిర్వహించేందుకు బీసీసీఐ ప్రణాళికలు రచిస్తోంది. డిసెంబర్ 15 నుంచి 19 మధ్య (తేదీ ఖరారుకాలేదు) దుబాయ్ వేదికగా ఐపీఎల్ యాక్షన్‌ను నిర్వహించనున్నట్లు తెలుస్తున్నది.

డిసెంబర్ రెండో వారంలో ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) వేలం జరగాల్సి ఉంది. వేలం జరిగే నగరం పేరు ఇంకా ప్రకటించకపోయినా డిసెంబర్ 9న డబ్ల్యూపీఎల్ యాక్షన్ ఉండొచ్చని బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ వేలం తర్వాత బీసీసీఐ.. ఐపీఎల్ మీదకు దృష్టి సారించనుంది.

వాస్తవానికి బీసీసీఐ గతేడాది వేలాన్ని ఇస్తాంబుల్ (టర్కీ) వేదికగా నిర్వహించాలని భావించింది. అందుకు గాను ఏర్పాట్లను కూడా పూర్తిచేసిందని వార్తలు వచ్చాయి. కానీ చివరినిమిషంలో ఇస్తాంబుల్‌ను కాదని కేరళలోని కొచ్చి వేదికగా నిర్వహించిన విషయం తెలిసిందే. గతేడాది ఐపీఎల్ మీడియా హక్కుల వేలం ద్వారా సుమారు రూ. 48వేల కోట్లు ఆర్జించిన విషయం తెలిసిందే. విలువపరంగా కూడా అంతర్జాతీయంగా ఐపీఎల్.. అమెరికాలో జరిగే నేషనల్ ఫుట్‌బాల్ లీగ్ (ఎన్ఎఫ్ఎల్) తర్వాత రెండో స్థానంలో ఉంది. దేశానికి ఒక ఫ్రాంచైజీ లీగ్ ఉన్నా బీసీసీఐకి కాసులు కురిపిస్తున్న ఐపీఎల్ పరిధిని విశ్వవ్యాప్తం చేయడానికి బీసీసీఐ ఈసారి వేలాన్ని దుబాయ్‌లో నిర్వహించనున్నట్లు సమాచారం. వన్డే వరల్డ్ కప్ పనుల్లో బిజీగా ఉన్న బీసీసీఐ.. మెగా టోర్నీ ముగిశాక పూర్తివివరాలను ఫ్రాంచైజీలతో పంచుకునే అవకాశమున్నట్లు బీసీసీఐ వర్గాలు చెబుతున్నాయి.

# అసలు స్టోక్స్‌కు ఏమైంది?



వన్డే ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఇంగ్లండ్ అందుకు తగ్గ ఆటతీరును ప్రదర్శించడం లేదు. ఇప్పటివరకు ఆడిన నాలుగు మ్యాచుల్లో ఆ జట్టు కేవలం ఒకదాంట్లో మాత్రమే విజయం సాధించింది. దీంతో ఆ జట్టు సెమీఫైనల్ అవకాశాలు సంక్లిష్టంగా మారాయి. ఇప్పుడు ఐదో మ్యాచ్‌లో భాగంగా బెంగళూరు వేదికగా శ్రీలంక జట్టుతో ఇంగ్లిష్ టీమ్ తలపడుతోంది. ఇందులో ఓడిపతే ఇంగ్లండ్ జట్టు ఇంటి బాట పట్టక తప్పదు. ఇదిలా ఉంటే -. ప్రస్తుతం ఈ ఫొటో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది? అసలు బెన్ స్టోక్స్‌కు ఏమైంది? అతని ఆరోగ్య పరిస్థితిపై అప్‌డేట్ ఇవ్వండంటూ క్రికెట్ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. అయితే వైద్య నిపుణులు సూచించిన ప్రకారమే ప్రాక్టీసులో స్టోక్స్ ఇన్ హేలర్ తీసుకుంటున్నాడని, అతని ఆరోగ్యం బాగానే ఉందంటోంది ఇంగ్లండ్ క్రికెట్ టీమ్ మేనేజ్ మెంట్.కాగా గాయం నుంచి కోలుకోవడంతో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో బరిలోకి దిగాడు స్టోక్స్. అయితే కేవలం 5 పరుగులకే వెనుదిరగాల్సి వచ్చింది.

## కోహ్లీలా ఉండాలన్నందుకు..

## నాపై ద్రోహి అనే ముద్ర వేశారు!

"ఏడాది క్రితం నా చానెల్‌లో నేను కూడా ఇవే మాటలు చెప్పాను. బాబర్ ఆజం గొప్ప బ్యాటర్. విరాట్ కోహ్లీలాగా అతడు కూడా కెప్టెన్సీ వదిలేస్తే మరిన్ని అద్భుతాలు చేయగలడు.విరాట్ నాయకత్వ బాధ్యతల నుంచి తప్పుకొన్న తర్వాత బ్యాటర్‌గా మరింత గొప్పగా రాణిస్తున్నాడు.
ద్రోహిగా ముద్ర వేశారు
అలాగే బాబర్ ఆజం కూడా కెప్టెన్సీ వదిలేసి బ్యాటింగ్‌పై దృష్టి పెడితే బాగుంటుంది. ఈ మాటలు మాట్లాడినందుకు సోషల్ మీడియాలో కొందరు నన్ను బాబర్ వ్యతిరేకిగా ప్రచారం చేశారు. నాకు బాబర్ ఆజం అంటే ఇష్టం లేదని.. అందుకే ఇలా అంటున్నానని విమర్శించారు. నా మాటలు వక్రీకరించి ద్రోహిగా నాపై ముద్ర వేశారు" అని పాకిస్తాన్ మాజీ బ్యాటర్ బసిత్ అలీ ఆవేదన వ్యక్తం చేశాడు.ఇప్పుడు అందరూ అదే మాట తాను బాబర్ మంచి కోరితే ద్రోహి అన్నవాళ్లు ఇప్పుడు ఏమంటారో చూడాలని ఉందని పేర్కొన్నాడు. వన్డే వరల్డ్‌కప్–2023లో పాకిస్తాన్ హ్యాట్రిక్ ఓటముల నేపథ్యంలో బాబర్ ఆజం కెప్టెన్సీ నుంచి వైదొలగాలనే డిమాండ్లు వస్తున్న విషయం తెలిసిందే.



# చాలా ఏళ్ల తరువాత ఇండియా ప్రియాంక చోప్రా



గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా ఇండియాలో పరిచయం అక్కర్లేని పేరు ఇది. బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌లలో ఒకరైన ప్రియాంక.. ప్రస్తుతం హాలీవుడ్‌లో బిజీబిజీగా గడుపుతోంది. ఇక హాలీవుడ్ సింగర్ నిక్ జొనాస్‌తో పెండ్లి తర్వాత లాస్‌ఏంజెల్స్‌లో స్థిరపడిన ఆమె అప్పుడప్పుడు ఇండియాకి వచ్చి వెళ్తుంటారు. అయితే ప్రియాంక చోప్రా ఈ మధ్య ఇండియా వచ్చి చాలా రోజులు అవుతుంది. రీసెంట్‌గా తన కజిన్ పరిణీతి చోప్రా వివాహానికి కూడా ప్రియాంక హాజరు కాలేదు. ఇదిలా ఉంటే.. తాను ఇండియా వస్తున్నట్లు అభిమానులకు సాలిడ్ అప్‌డేట్ ఇచ్చింది. ఈ విషయాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో తెలుపుతూ ఇక ఆగలేను.. 'వన్ మినిట్ హోగయా ముంబై' అంటూ ప్రియాంక చోప్రా రాసుకోచ్చింది. దీనితో పాటు పాస్‌పోర్ట్‌ను ఫోటో తీసి పోస్ట్ చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్‌గా మారింది. అక్టోబర్ 27 నుంచి ముంబైలో జియో మామి ఫిల్మ్ ఫెస్టివల్ జరుగనున్న విషయం తెలిసిందే. అయితే ఈ ఫెస్టివల్‌కు ప్రియాంక చోప్రా అధ్యక్షత వహించనున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. ఇందులో భాగంగానే ప్రియాంక ఇండియాకు వస్తున్నట్లు తెలుస్తుంది. ప్రియాంక చోప్రా 2012లో 'ఇన్ మై సిటీ'తో హాలీవుడ్ సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టింది. ఈ పాట హిట్టవ్వడంతో ప్రియాంకకు ప్రశంసలు వెల్లువెత్తాయి. ఆ తర్వాత వరుసగా అవకాశాలు క్యూ కట్టాయి. 2013లో అమెరికన్ రాపర్ పిట్‌బుల్‌తో కలిసి 'ఎక్సోటిక్', 2014లో 'ఐకాంట్ మేక్ యు లవ్ మి' అనే పాటలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఇక 2015లో వచ్చిన హాలీవుడ్ టీవీ సిరీస్ క్వాంటికోతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంది. అదే సమయంలో వయసులో తనకంటే పదేండ్లు చిన్నవాడైన ప్రముఖ పాప్ సింగర్ నిక్ జొనాస్‌తో ఆమెకు పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్త ప్రేమకు దారి తీయడంతో కొన్నేళ్ల డేటింగ్ అనంతరం కుటుంబ సభ్యుల అంగీకారంతో 2018లో ఈ జంట ఒక్కటయ్యారు. అనంతరం 2022 ఏడాదిలో సరోగసి ద్వారా పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు. వివాహమైన తర్వాత నుంచి ఆమె తన భర్త నిక్‌తో కలిసి లాస్‌ఏంజెల్స్‌లోనే ఉంటోంది. పలుహాలీవుడ్ చిత్రాల్లో నటిస్తూనే బాలీవుడ్ సినిమాలు నిర్మిస్తోంది.



# ఇంతకీ ఆ డైలాగ్ ఎంటి అంటే.. ఐరనే వంచాలా ఏంటి?.

గత పదేండ్లలో తెలుగు ఇండస్ట్రీలోకి దూసుకొచ్చిన బాణం విజయ్ దేవరకొండ. ఎలాంటి బ్యాక్‌గ్రౌండ్ లేకుండా వచ్చి స్టార్ హీరో అయిపోయాడు రౌడీ బాయ్. హిట్టు ఫ్లాపులతో పనిలేని ఇమేజ్ సొంతం చేసుకున్నాడు. ఇక రీసెంట్‌గా ఖుషీ ఇచ్చిన జోష్‌తో 'ఫ్యామిలీ స్టార్' అనే సినిమా చేస్తున్నాడు. పరశురామ్ దర్శకత్వంలో వస్తున్న ఈ మూవీలో సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ కథానాయికగా నటిస్తుంది. తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే ఈ టీజర్‌లో విజయ్ చెప్పిన ఒక డైలాగ్ సోషల్ మీడియాలో తెగ ఫేమస్ అవుతుంది. ఇంతకీ ఆ డైలాగ్ ఎంటి అంటే.. ఐరనే వంచాలా ఏంటి?. ఈ టీజర్‌లో 'లైన్లో నిలబడి ఉల్లిపాయలు తేవడాలు, టైమ్‌కి లేచి పిల్లల్ని రెడీ చేసి స్కూల్‌కి పంపించడాలు అనుకున్నావా మగతనం అంటే'.. అని విలన్ ఎగతాళిగా అంటాడు.. దీనికి విజయ్ దేవరకొండ సమాధానమిస్తూ.. 'భలే మాట్లాడతారన్నా మీరంతా.. ఉల్లిపాయలు కొంటే ఆడు మనిషికాదా.. పిల్లల్ని రెడీ చేస్తే ఆడు మగాడు కాదా.. ఐరెన్ వంచాలా ఏంటి? అని కూల్‌గా చెబుతాడు. దీంతో ఈ డైలాగ్ నెటిజన్లకు తెగ నచ్చేసింది. అందరూ ట్విట్టర్‌లో ఐరనే వంచాలా ఏంటి? అంటూ తెగ ట్రెండ్ చేస్తున్నారు.

# గ్రాండ్‌గా వెంకటేష్ రెండో కూతురు హవ్యవాహిని నిశ్చితార్థ వేడుకలు



టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్ రెండో కూతురు హవ్యవాహిని నిశ్చితార్థ వేడుకలు విజయవాడలో ఘనంగా జరిగాయి. విజయవాడకు చెందిన డాక్టర్ ఫ్యామిలీతో వెంకటేష్ వియ్యం అందుకున్నట్లు తెలుస్తుంది. కాగా.. హవ్యవాహిని నిశ్చితార్థ వేడుకలకు సంబంధించిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఇక ఈ వేడుకల్లో మెగాస్టార్ చిరంజీవి, సూపర్‌స్టార్ మహేశ్‌బాబు, నాగ చైతన్య, దగ్గుబాటి రానా, సహా పలువురు రాజకీయ సినీ ప్రముఖులు హాజరై కొత్త జంటను ఆశీర్వదించారు. ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వెంకటేష్‌కు నలుగురు సంతానం. అందులో ముగ్గురు అమ్మాయిలు. చివరిగా కుమారుడు అర్జున్ జన్మించాడు. పెద్ద కుమార్తె ఆశ్రిత వివాహం నాలుగేళ్ల క్రితం 2019లో జరిగింది.



# రెండో వివాహం చేసుకోబోతున్న అమలాపాల్ వరుడు ఎవరో తెలుసా?

అమల పాల్ దక్షిణాదిన బిజీగా వున్న నటీమణుల్లో ఒకరు, సాంఘీక మాధ్యమంలో కూడా పోస్టులు పెడుతూ అభిమానులతో చాలా విషయాలు పంచుకుంటూ వుంటారు. తెలుగులో అల్లు అర్జున్, రామ్ చరణ్ పక్కన నటించిన అమల పాల్ తెలుగు ప్రేక్షకులకి కూడా బాగా పరిచయస్తురాలు. తెలుగులో రామ్ చరణ్ పక్కన నటించిన సినిమా 'నాయక్' అమలా పాల్ కి బ్రేక్ ఇచ్చింది. తెలుగులో తరువాత కొన్ని సినిమాలే మాత్రమే చేశారు అమల పాల్. అలాగే ఒక వెబ్ సిరీస్ 'కుడి ఎడమైనతే' లో కూడా నటించారు ఆమె. దర్శకుడు ఏఎల్ విజయ్ 'దైవ తిరుమగళ్' అనే సినిమాలో, అనుష్క శెట్టితో పాటు అమల పాల్‌ని కూడా తీసుకున్నాడు. అప్పుడే దర్శకుడు విజయ్, అమల ప్రేమలో పడ్డారు. కొన్నేళ్ల తరువాత 2014, జూన్ 12న పెళ్లి కూడా చేసుకున్నారు. అయితే రెండేళ్ల తరువాత ఇద్దరూ విడాకులు తీసుకున్నారు. విజయ్ తల్లిదండ్రులు, అమల పాల్‌ని సినిమాల్లో నటించవద్దు అని ఒక షరతు పెట్టడంతో, అమల అందుకు ఒప్పుకోకపోవటంతో 2017లో విడాకులు తీసుకోవటం జరిగింది అని అప్పట్లో అనుకున్నారు. అమల తరువాత వార్తల్లో ఉంటూ వస్తోంది. అప్పట్లో ఒక ఖరీదైన కారు కొన్నప్పుడు, పన్ను సరిగ్గా కట్టలేదని అమల పాల్‌ను అరెస్టు చేశారు అన్న వార్తలు బాగా వచ్చాయి. అందులో ఎంత నిజం ఉందొ తెలీదు కానీ, ఆ తరువాత ఆ కేసును కొట్టేశారు కూడా. అలాగే వేరే వేరే కారణాల వలన ఆమె వార్తల్లో ఉంటూ వస్తోంది. ఇప్పుడు మళ్ళీ వార్తల్లో వుంది అమల. ఈసారి ఎందుకంటే తన రెండో వివాహం గురించి అమల పాల్ స్వయంగా తన సాంఘీక మాధ్యమంలో షేర్ చేసింది. అయితే అబ్బాయి పేరు మాత్రం జె దేశాయ్ అని అర్థం అవుతోంది, కానీ అతను ఎప్పటి నుండి అమలకి తెలుసు, వీళ్ళ ప్రేమ వ్యవహారం ఎప్పుడు మొదలైంది అనే విషయం మాత్రం తెలియదు అని అంటున్నారు. అమల పాల్ పుట్టినరోజు సందర్భంగా ఒక పబ్ లో దేశాయ్, అమల పాల్‌కి ప్రపోజ్ చెయ్యగా ఆమె 'ఎస్' అని చెప్పింది.